www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 43 ఆదివారం, నవంబర్ 09, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన**

**20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం**

**ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం**

**రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష**

**తిరుపతి నవంబర్ 08:-** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె మిగతా2లో...

## ఈసీ ఏకపక్షంగా
# వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయితే చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్8:** దేశం లోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధం గా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ మిగతా2లో...

## నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..



**వారణాసి, నవంబర్ 08:-** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాలుగు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. వారణాసి రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని.. సెమీ హైస్పీడ్ రైళ్లను జాతికి అంకితం చేశారు. మూడు రైళ్లను మిగతా2లో...

## ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా...

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్8: కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో మిగతా2లో...



## ఎర్రచందనం స్మగ్లర్లపై
# ఉక్కుపాదం



**కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం**

**ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు**

**అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక**

**అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**

**అమరావతి, నవంబర్ 08:-** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" మిగతా2లో...

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి**

**కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**



**హైదరాబాద్, నవంబర్ 08:-** ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర మిగతా2లో...



## రాష్ట్రంలో రహదారులకు
# మహర్దశ

- రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 08:-** రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ ప ట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను మిగతా2లో...



## రేవంత్ సభలకు
# జనం కరువు

**కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, నవంబర్ 08:-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీ హిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు. శనివారం సాయంత్రం షేక్ పేట మిగతా2లో...

## జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

**ప్రకటన జారీచేసిన కమిషనర్ సజ్జనార్**



**హైదరాబాద్, నవంబర్ 08:-** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆదివారం సాయంత్రం నుంచి పోలింగ్ జరుగనున్న మంగళవారం సాయంత్రం వరకు అమల్లో ఉంటాయి. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ మంగళవాం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లోకి వస్తాయి. అలాగే తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హోటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. మిగతా2లో...

## ఓట్లు లాగేందుకు
# రూ.10వేల లంచం

**- బీహార్ ప్రచారంలో ప్రియాంక**

**పాట్నా, నవంబర్ 08:-** రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేం దుకు ప్రయత్నిస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. మిగతా2లో...



# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..

(మొదటి పేజీ తరువాయి)

వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కొత్త రైళ్లు లక్నో-సహరన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, వారణాసి-ఖజురహో, బెంగళూరు-ఎర్నాకుళం మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. అందరికీ ప్రత్యేక అనుభవాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రయత్నంగా పేరొన్నారు. కాశీలో ఆరోగ్య సేవలు నిరంతరం పెరుగుతున్నాయన్నారు. పది పదకొండేళ్ల కిందట ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే చికిత్స పొందడం కష్టంగా ఉండేదని.. ప్రజలకు ఒకే ఒక ఆప్షన్ ఉండేది అదే బీహెచ్‌యూ మాత్రమేనన్నారు.రాత్రంతా నిలబడినా బెడ్ పొందలేకపోయారని.. క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్య వచ్చినా చికిత్స పొందేందుకు ఇబ్బందులుపడేవారన్నారు. కాశీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం మహామన క్యాన్సర్ ఆసుపత్రితో సహా అనేక ఆసుపత్రులు నిర్మించిందన్నారు. భారత్‌ల శతాబ్దాలుగా తీర్థయాత్రను దేశ చైతన్యానికి మాధ్యమంగా పిలుస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. ఈ తీర్థయాత్రలు కేవలం దేవుని దర్శనానికి మార్గం మాత్రమే కాదని.. భారతదేశ ఆత్మను కలిపే పవిత్ర సంప్రదాయమన్నారు.ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి లెక్కలేనన్ని తీర్థయాత్రలు మన ఆధ్యాత్మిక కేంద్రాలున్నాయని.. నేడు ఈ పవిత్ర స్థలాలను వందే భారత్ నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తున్నప్పుడు, ఓ విధంగా భారతదేశ సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధిని అనుసంధానించే పని కూడా జరిగిందన్నారు. భారతదేశ వారసత్వ నగరాలను దేశ అభివృద్ధికి చిహ్నంగా మార్చే దిశగా ఇది ఒక కీలకమైన అడుగని.. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం వనరులను మెరుగుపరిచేందుకు.. ఈ రైళ్లు దానిలో ఒక మైలురాయిగా మారబోతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు నేడు తర్వాతి తరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. వందే భారత్ అనేది భారతీయుల కోసం, భారతీయులచే.. భారతీయుల కోసం తయారు చేయబడిన రైలని.. ప్రతి భారతీయుడు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# ఆట మొదలు పెడతా..తడాఖా చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్ధరామయ్యను కోరినట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు.ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు


# ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్నా చలితీవ్రత

● ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



హైదరాబాద్, నవంబర్ 08:- రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్‌ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

# రేవంత్ సభలకు జనం కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు. మగదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని స్పష్టం చేశారు. గోపీనాథ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సతీమణి సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. అలాంటి వేళ బాధతో.. దు:ఖంతో ఉన్న ఆడబిడ్డ సునీతను కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు ఆయన సూచించారు. గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారని చెప్పారు. నియోజక వర్గం నుంచి ఎదురీతకు లేడీ నిలుచుంటే అటు వైపు రౌడీ నిలబడ్డారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా? అంటూ నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ

# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.



# ఇంజినీరింగ్ కళాశాలల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

### టి.ఎస్.ఎస్.ఎ. వర్కింగ్ ప్రెసిడెంట్-దామాల సత్యం,



**ఖమ్మం/ నవంబర్ 8/(పీపుల్స్ న్యూస్):**రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వం విడుదల చేయని బకాయిలను తక్షణం చెల్లించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (TSSA) డిమాండ్ చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుతో సుమారు ?5 వేల కోట్లు నిల్వలో ఉన్నాయని, దీని వలన కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ తెలిపారు.ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తున్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు కారణంగా, అనేక కాలేజీల్లో ల్యాబ్ ఫెసిలిటీస్, బస్సులు, హాస్టల్ సదుపాయాలు సరిగ్గా నిర్వహించలేక విద్యార్థులు కష్టాలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి, ఇంజినీరింగ్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు తక్షణం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 08, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తున్న పాలమూరు పులి బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి




ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు ముఖ్య అతిధిలుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. మీరు చూపిస్తున్న మార్గం యువతకు స్ఫూర్తి, ప్రజలకు ఆశ. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షమాపణ చెప్పకపోతే... కార్పొరేటర్ బట్టలు చించుతాం

### కాంగ్రెస్ నేత పులి శ్రీకాంత్ పటేల్ హెచ్చరిక.

**కూకట్ పల్లి : నవంబర్ 08 (పీపుల్స్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఆర్ పార్టీ బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బట్టలు చించుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ తీవ్ర స్థాయిలో మం డిపడ్డారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం లో శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ లో బాలా నగర్ కార్పొరేటర్ ఆవుల



రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు చేసిన వార్తా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడాన్ని గమనించి బాలానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ స్పందిం చారు. శనివారం ఆయన ఇంట్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సుమారు 30 వేల మెజారిటీతో చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ గెలవబోతున్నాడని,గెలుపు సంబరాలను బాలానగర్ కార్పొ రేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కార్యాలయం ముందు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈనెల 14లోపు క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, నీకు కూడా ఒక తండ్రి వలె భావించాల్సింది పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

# సోషల్ వెల్ఫేర్ విద్యార్థులే అన్ని రంగాల్లో రాణించాలి

### ములుగు సిఐ సురేష్
### క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేతలే
### జాకారంలో గురుకులంలో క్రీడా సంబరాలు
### గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేత









**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (పీపుల్స్ న్యూస్):**సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ములగు సీఐ సురేష్ అన్నారు.జాకారంలో జరిగిన కాలేశ్వరం జోన్ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు ఘనంగా ముగిసాయి. . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జాకారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా ములుగు సిఐ సురేష్ హాజరై మాట్లాడారు. క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేత లేనని గెలుపు ఓటములు సహజమన్నారు. డిప్యూటీ సెక్రెటరీ స్పోర్ట్స్ ఆఫీసర్ రూత్ మణి భూపాలపల్లి డిసిఓ బిక్షపతి ఆసిఫాబాద్ జిల్లా డిసిఓ యాదగిరి ములుగు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ గారు వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీనాథ్ రజని నర్మదా భాయి హాజరయ్యారు.దాదాపు 935 మంది క్రీడాకారులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడం జరిగింది గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 మంథని విజేతగా నిలిచింది అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్షిప్ జాకారం విజేతగా నిలిచింది అథ్లెటిక్స్ విభాగంలో ఓరల్ ఛాంపియన్షిప్ అండర్ 14 కాసిపేట అండర్ 17 కాస్పేట్ అండర్ 19 జైపూర్ గెలుచుకున్నాయి. రూరల్ ఛాంపియన్షిప్ ఇండివిజువల్ విభాగంలో మధు కాసిపేట్ ఎం రంజిత్ ఎటునాగారం కే సాత్విక్ జైపూర్ కైవసం చేసుకున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు శ్రీను సుధాకర్ పిడి వెంకటరెడ్డి పి ఈ టి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ స్టాఫ్ సెక్రెటరీ యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ డాక్టర్ రాములు సదయ్య ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపినీ చేశారు.ములుగు గర్ల్స్ హెల్త్ ఆఫీసర్, ఏటూరు నాగారం హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారూ.కాగా ఆర్ వెంకటేశ్వర్లు మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు నాణ్యమైన భోజనం అందించారు.

# కల్లుగీత హక్కుల కోసం ఉద్యమిస్తాం

### ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి
### ఏజెన్సీ సొసైటీలపై ముఖ్యమంత్రి వైఖరి స్పష్టం చేయాలి:-
### కేజీ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ.





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 08( పీపుల్స్ న్యూస్):**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా 2వ మహాసభ జిల్లా కేంద్రంలోని రిటైర్మెంట్ కార్యాలయంలో పులి నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది..ఈ మహాసభకు ప్రారంభంలో సీనియర్ నాయకులు కాసగోని బిక్షం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జరిగిన మహాసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కే జి కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన గీత కార్మికుల సంక్షేమం కోసం ఏమాత్రం కృషి చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ నిధులు విడుదల చేయాలని,ఏజెన్సీ వృత్తిలో కల్లుగీత కష్టాలపై ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వంలో మాట్లాడిన మాటలను ఇప్పుడు అమలు చేసి సొసైటీలను పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. వృత్తి సంక్షేమం కోసం 5 వేల కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు అన్నారు.50 సంవత్సరాల నిండిన కల్లుగీత కార్మికుల పెన్షన్ తక్షణమే 4000 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేఫ్టీమోకులు ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా తాటి చెట్లు ఎక్కుతున్న ప్రతి ఒక్కగీత కార్మికునికి తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఈ మహాసభ నాంది పలకాలని ఆ రకంగా ఉద్యమాల కు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈనెల 28 సూర్యాపేటలో గీత కార్మికులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ములుగు జిల్లా నుండి ప్రతి సొసైటీ నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యం, పులి రమేష్ గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్,గాజుల ఈశ్వర్ గౌడ్,పాలకుర్తి శ్రీధర్ గౌడ్, తాడూరి శ్రీధర్ గౌడ్,తాటి తాటి లచ్చులు గౌడ్,గడ్డం రాజమౌళి గౌడ్,ఎరుకల గోవిందరాజులు గౌడ్,బెల్లంకొండ నరేష్ గౌడ్,తిర్రి సంపత్ గౌడ్,మొక్క రాజ్ గౌడ్ జక్కు రాజు గౌడ్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్,కాసాగాని బిక్షం గౌడ్,స్వామి గౌడ్, వడ్ల కొండ యాకన్న గౌడ్,సురేష్ గౌడ్,బిక్షపతి గౌడ్. బండపల్లి సాంబయ్యగౌడ్తో పాటు 250మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా జరిగిన సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక



**నేలకొండపల్లి/ ఖమ్మం జిల్లా/ నవంబర్ 8 /( పీపుల్స్ న్యూస్ ):** ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేలకొండపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమము మాజీ సర్పంచి రాయపూడి నవీన్, రెడ్డిమల్ల బాబు రెడ్డి , బొడ్డు బొందయ్య, అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బీ.సీ సెల్ అధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రి పోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, మామిడి కృష్ణ మాజీ వార్డు మెంబర్ చెరుకు రంగయ్య, మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, చిదుముల జాన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ,కొండ బాల రాంబాబు, సత్యం మేస్త్రి, కొండా ఉపేందర్, కైలాసపు వెంకటేశ్వర్లు, అయితేనబోయిన శీను, ఎడవల్లి హుస్సేన్, రాం భాస్కర్, కడియాల నరేష్, గోనగుంట్ల కోటేశ్వరరావు, బైరు లక్ష్మీనారాయణ, మీసా నాగేశ్వరరావు, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనలో ధైర్యం, కృషి, పట్టుదల, ముఖ్యం

### అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి.
### 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలునిర్వహణ.



**వైరా/ ఖమ్మం/నవంబర్ -8/(పీపుల్స్ న్యూస్):**11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైరా స్థానిక టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఎస్. జూనియర్ కళాశాల (బాలికలు)లో ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతను వివరించారు. విజయం సాధించాలనే ప్రయత్నం చేయాలని, అపజయంలోనూ ధైర్యంగా ఉండాలని, జీవితంలో ధైర్యం ఎప్పుడూ వదిలి పెట్టకూడదని విద్యార్థులకు సూచించారు. లక్ష్య సాధనలో కృషి, నిబద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ సందర్భంగా అండర్-14, 17, 19 విభాగాల్లో గెలిచిన విజేతలకు, రన్నర్ అప్స్‌కు బహుమతుల ప్రదానం చేశారు. ప్రతి విద్యార్థి భాగస్వామ్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్, పి.ఈ.టి. లను, స్కూల్ టీమ్ కృషిని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు, డిసిఓ ఎం. రాజ్యలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సమత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**కూకట్ పల్లి, నవంబర్ 08, (పీపుల్స్ న్యూస్ ) :** మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవమని ఐటీ, పరిశ్రమ %ఽ% వాణిజ్యం , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనం లో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా, బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## శాంతి భద్రతల పరిరక్షణలో

# ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగ సిబ్బంది పాత్ర కీలకం

### హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 08, (పీపుల్స్ న్యూస్ ) :** శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగ సిబ్బంది పాత్ర కీలకమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అన్నారు. శనివారం ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ లో సెరిమోనియల్ పరేడ్ ఏఆర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం క్షేత్రస్థాయిలో తలెత్తతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురాగా, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వీసీ సజ్జానర్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. దశాబ్దాల చరిత్ర గల సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి మంచి పేరు ఉందని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. కుటుంబసభ్యులకు ప్రాధాన్యం ఇస్తూ.. ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి రోజు విధిగా వ్యాయామం చేయాలన్నారు.ప్రతి ఒక్కరు సమయాన్ని వృథా చేయకుండా నైపుణ్యాన్ని నేర్చుకోవాలని, వృత్తి రీత్యా పోలీస్ శాఖలో వస్తోన్న నూతన పోకడలను అందిపుచ్చుకోవాలన్నారు.ఏఆర్ కు చెందిన 1044 మంది ఈ పరేడ్ ని నిర్వహించారు. పనితీరుతో పాటు. తర్వాత సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణాన్ని సందర్శించారు. క్రెచ్, ఆర్మ్స్ అండ్ అమ్మునిషన్ స్టోర్ రూమ్, ఆర్మ్స్ వర్క్ షాప్, బ్యారక్స్ వంటి అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హెడ్ క్వార్టర్స్‌లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి.. మెరుగైన పోలీసింగ్ కొరకు కృషి చేయాలని సూచించారు. . సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అందులో సిటీ సెక్యూరిటీ గార్డు, స్వాఫ్ట్, క్వీక్ రియాక్షన్ టీమ్, సిటీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, తదితర విభాగాల సిబ్బంది, కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు డీసీపీలు ఎన్. భాస్కర్, బి. కిష్టయ్య, టి. కరుణాకర్, డి. సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.










# రాజీవ్ యువ వికాసం స్కీమ్ రూ.4 లక్షల రుణం

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంబన సాధించడానికి.. సొంతంగా స్వయం ఉపాధి మార్గాలను ఎంచు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలులో తీవ్ర అనిశ్చితి నెలకొంది. లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ. నెలలు గడుస్తున్నా ఈ పథకంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడం వల్ల లబ్ధిదారుల ఆశల నీరుగారిపో తున్నాయి.ఈ పథకం కింద ఆర్థిక సాయం పొందడానికి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకుంది. వరంగల్ జిల్లాలో మొత్తం 208 గ్రామ పంచాయతీల పరిధి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన 42,138 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య పథకంపై యువతలో ఉన్న ఆసక్తిని తెలియజ ేస్తుంది.దరఖాస్తులను పరిశీలించడానికి, లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గాను, మండల స్థాయిలో ప్రత్యేకాధికారి కన్వీనర్‌గా ఎంపీడీవో, బ్యాంక్ మేనేజర్, కార్పొరేషన్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీలను సైతం అధికారులు ఏర్పాటు చేశారు. కమి టీలు సిబిల్ స్కోర్ వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేసి,




వారి వివరాలను జిల్లా కేంద్రానికి పంపించడం కూడా జరిగింది.రాజీవ్ యువ వికాసం పథకం ముఖ్య ఉద్దేశం, బ్యాంక్ రుణంతో పాటు కార్పొరేషన్ల ద్వారా పూర్తి రాయితీని అందించడం. ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు వారి అవసరాన్ని బట్టి రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది. రాయితీ వివరాలు రుణ మొత్తంపై ఆధారపడి ఉంటాయి. రూ. 1 లక్ష లోపు రుణానికి 80 శాతం రాయితీ, రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల లోపు రుణానికి 70 శాతం రాయితీ, రూ. 4 లక్షల వరకు రుణానికి 60 శాతం వరకు రాయితీ అందిస్తారు.జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొంతమంది లబ్ధిదారులకు ఈ సాయం అందుతుందని అంతా ఆశించారు. కానీ అది జరగలేదు. ఈ విషయంపై జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజును వివరణ కోరగా.. 'ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు, నిధుల కేటాయింపు ఉత్తర్వులు రావాల్సి ఉంది' అని ఆయన తెలిపారు. ఈ ఆలస్యం కారణంగా, యువత స్వయం ఉపాధి కలలు నిరీక్షణలో ఉండిపోయాయి. యువత ఆర్థికా భివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఈ పథకం త్వరగా అమలు కావా లని నిరుద్యోగులు వేడుకుంటున్నారు. అయితే దీనిపై అధికా రికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా.. స్థానిక సంస్థల తర్వాత వీటిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# 48 గంటల సమయం ఇస్తున్నా ఆ మసీదులను మీరు కూల్చుతారా నేనొచ్చి కూల్చాలా

**గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రంలో గోదావరిఖనిలో రోడ్డు విస్తరణ పేరుతో జరిగిన దేవాలయాల కూల్చివేత వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారాన్ని సృష్టించింది. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన హెచ్చరికలు జారీ చేశారు. హిందువుల మనోభావాలను కించపరిచేలా అధికారులు వ్యవహరి ంచారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గోదావరిఖనిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 46 దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడాన్ని బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీలతో ఫోన్‌లో మాట్లాడారు.రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు, అదే రోడ్డుకు అడ్డుగా ఉన్న మసీదులను ఎందుకు కూల్చలేదు?' అని ఆయన నేరుగా ప్రశ్నించారు. ఎవరి మెప్పుకోసం ఈ మూకుమ్మడి ఆలయాల కూల్చివేతకు పాల్పడ్డారని నిలదీశారు. ఆటో డ్రైవర్లు, భక్తులు



నిత్యం పూజించే మైసమ్మ ఆలయాలను ఇష్టాను సారం కూల్చివేయడం భక్తుల మనోభావాలను పట్టించుకోకపోవడమే అని ఆరోపించారు. 'హిందువులంటే అంత చులకనా?' అని ఆయన ప్రశ్నించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ గోదావరిఖని యంత్రాంగానికి 48 గంటల గడువు విధించారు. కూల్చివేసిన 46 దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఈ గడువులోగా పునర్నిర్మించాలి. లేనిపక్షంలో, దారికి అడ్డుగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలి అని ఆయన సవాల్ విసిరారు.ఇదిలా ఉండగా.. దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేసినందుకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దీనిలో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్ నాయకత్వంలో ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఆలయాలను కూల్చే ముందు బాధ్యులతో చర్చించాలన్న సుప్రీంకోర్టు సూచనను అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రామ్‌కో సిమెంట్ కంటే దృఢమైన బంధం కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది



**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర విమర్శలు చేశారు. రామ్‌కో సిమెంట్ కంటే దృఢమైన బంధం కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది అని సుమన్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పెద్దమ్మ, చిన్నమ్మల కొడుకుల్లా వుంటారు. బీజేపీ సీఎంకు దొరకని అపాయింట్‌మెంట్ రేవంత్ రెడ్డికి దొరుకుతుంది. బీజేపీ ఎంపీలతో రేవంత్ రెడ్డి దగ్గరగా వుంటారు. బీజేపీ ఎంపీకి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు ఇచ్చారు. టీడీపీలో ఉన్నప్పుడు బీజేపీ ఎంపీతో రేవంత్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ బీజేపీ ఎంపీలు రేవంత్ రెడ్డి కోసం పని చేస్తున్నారు. బండి సంజయ్ తెలంగాణలో రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి కంటే ఎక్కువగా రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీలు కాపాడుతున్నారు. బీజేపీ ఎంపీలు మెంబర్ ఆఫ్ రేవంత్ రెడ్డిగా మారారు. బీజేపీ ఎంపీలు రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వరు అని బాల్క సుమన్ పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఓటమిని ఒప్పుకున్నారు. సీఎం గల్లీ గల్లీ తిరుగుతున్నారు అంటేనే.. ఓటర్లను, బిఆర్ఎస్ వాళ్ళను భయపెట్టే విధంగా మాట్లాడుతున్నారు అంటేనే ఓటమి భయం కనపడుతుంది. ఎన్నడూ లేని విధంగా సీఎం తొమ్మిది రోజులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయంగా కనిపిస్తోంది. నిన్న బరితెగించి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటిపై పోలీసులు రైడ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోకి వారి ఇళ్ళు రాకపోయినా రైడ్స్ చేశారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు నివాసంలో సోదాలు చేసి ఏమీ దొరకలేదని పోలీసులు చెప్పారు. సమాచారంతోనే సోదాలు చేశామని పోలీసులు అంటున్నారు. కంప్లైంట్ ఇచ్చిన వాళ్ళను పోలీసులు విచారణ చేశారా? నిన్న ఎర్రగడ్డలో కాంగ్రెస్ నేత ఇంట్లో సోదాలు చేసినట్లు డ్రామా చేశారు అని బాల్క సుమన్ మండిపడ్డారు..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక యథేచ్ఛగా డబ్బులు పంచుతున్న కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోంది. ఓటర్లను ప్రలోభపెడుతూ. ప్రచారం కొనసాగిస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఫ్రీ బస్సు, ఉచిత బియ్యం పథకాలు రద్దు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా కాంగ్రెస్ నేతలు.. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే కార్యక్రమంలో బిజీ అయిపోయారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్లకు యథేచ్ఛగా డబ్బులు పంచుతూ కెమెరా కంటికి చిక్కారు కాంగ్రెస్ నాయకులు. బోరబండ సైట్ 3 అంబేద్కర్ నగర్‌లో ఓటర్లకు స్థానిక మహిళా నాయకురాళ్లతో పాటు పలువురు నాయకులు డబ్బులు పంపిణీ చేశారు. ఓట్ల కోసం నోట్లు లెక్కబెట్టి వారికి చేతికి అందిస్తున్న దృశ్యాలు స్పష్టంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దృష్ట్యా హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, కౌంటింగ్ రోజున జూబ్లీహిల్స్ పరిధిలో ఆంక్షలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఈ నెల 11న సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమ ల్లో ఉంటాయన్నారు. ఈ నెల 14న ఉదయం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమ ల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం షాపులన్నీ మూసివేయాలని సీపీ ఆదేశిం చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో హొటల్స్, రెస్టారెంట్లు, క్లబ్బులు మూసివేయాలని ఆదే శాలు జారీ చేశారు. ఉప ఎన్నిక పోలింగ్ రోజున, ఓట్ల లెక్కింపు రోజున 144 సెక్షన్ అమల్లో ఉం టుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుంచి 200 మీటర్ల వరకు ఎవరూ గుమిగూడవద్దు అని సీపీ తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున రోడ్లు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధం అని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వినూత్న రీతిలో బర్త్ డే విషెస్

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలో ప్రత్యేక వేడుకలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన భారీ సాండ్ ఆర్ట్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్గ్ ఎదురుగా జరిగిన ఈ ఏర్పాట్లు ప్రజాదరణను సంతరించుకుంటున్నాయి. ఈ కళాఖండాన్ని విజయవాడకు చెందిన యువ సైకిత కళాకారుడు, శిల్పి ఆకునూరి బాలాజీ వరప్రసాద్ రూపొందించాడు. ఆయన ప్రత్యేకంగా నెల్లూరు నుంచి నాణ్యమైన సాండ్‌ను తెప్పించి, ట్యాంక్ బండ్ సాగరతీరంపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రాన్ని రూపొందించడం విశేషం. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో సాండ్ ఆర్ట్ చేయడం ఇదే మొదటిసారి. సాండ్‌పై సీఎంను ప్రతిబింబించిన తీరు ప్రజలను ఆకర్షిస్తోంది.తెలంగాణ అభివృద్ధి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలకు గుర్తింపుగా ఈ కళాఖండాన్ని అంకితం చేస్తున్నట్టు కళాకారుడు తెలిపాడు. జన్మదిన శుభాకాంక్షల సందేశంగా "హ్యాపీ బర్త్‌డే టూ సీఎం సార్" అని సాండ్ ఆర్ట్ వద్ద ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. సెల్ఫీలు, ఫొటోలు తీసుకునే సందర్శకులతో ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణంలో కనిపిస్తోంది.



# కూటమిలో బీసీలకు పెద్దపీట



**అనంతపురం/కళ్యాణదుర్గం:** కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భక్త కనకదాసు జయంతి వేడుకలు, విగ్రహావిష్కరణ ఏర్పాట్లను ఆమె శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాతే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని అన్నారు. కురుబలకు అన్ని రంగాల్లోను అవకాశం కల్పించింది టీడీపీ ప్రభుత్వంలోనే అని, గతంలో తన తండ్రి ఎస్ రామచంద్రరెడ్డికి మంత్రిగా, ఎంపీగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. బీకే పార్థసారథికి ఎంపీగా, ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా అవకాశం కల్పించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, తనకు చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించారని అన్నారు. గత ఎన్నికల్లో ఇద్దరు కురబ నేతలకు ఎంపీలుగా, తనకు ఎమ్మెల్యేగా టిక్కెట్ ఇచ్చారని, గెలిచాక మంత్రిగా కూడా తనకు అవకాశం కల్పించింది టీడీపీనే అని అన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు విగ్రహాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఏర్పాటు చేయించడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా కనకదాసు విగ్రహావిష్కరణ శుక్రవారం జరుగుతుందని తెలిపారు. త్వరలో అన్ని కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తామని, ప్రతి ఒక్కరినీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని అన్నారు. ఆదరణ-3 పథకం కింద కులవృత్తుల ప్రోత్సహిస్తామని తెలిపారు.

# మూడు ఇందిరా బస్ సర్వీస్‌లను ప్రారంభించిన మంత్రి భరత్




**అమరావతి, నవంబర్ 8:** కర్నూలు నుంచి విశాఖపట్నంకు మూడు ఇందిరా బస్ సర్వీస్‌లను శనివారం మధ్యాహ్నం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో వైజాగ్ కు సూపర్ లగ్జరీ సర్వీస్ ఉండేదిని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని టూరిజం డెవలప్ మెంట్ కు ఈ సర్వీస్ ఉపయోగపడుతుందని తెలిపారు. కర్నూలులో జరిగిన బస్ ప్రమాదంలో 19మంది మృతి చెందడం బాధాకరమన్నారు.ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఏసీ బస్సులో ఆటోమేటిక్ సిస్టమ్ ను తీసుకొని రావాలని అభిప్రాయపడ్డారు. బస్ లో తక్కువ ఖర్చుతో వచ్చే ఆటోమేటిక్ సిస్టమ్ ఉంటే ప్రజల ప్రాణాలు పోయేవి కావని అన్నారు. ఇందుకు సంబంధించి దేశ ప్రధాని మోదీకి లెటర్ రాశానని చెప్పారు. త్వరలోనే ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీను కలిసి దీనిని అమలు చేసేలా ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కృషి చేస్తామని చెప్పారు.కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రోడ్డుపై ఉన్న బైక్‌ను వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో మంటలు చెలరేగి 19 మంది సజీవ దహనమయ్యారు. అయితే ఈ బస్సు రిజిస్ట్రేషన్ విషయంలో సీటర్ వాహనాన్ని స్లీపర్‌గా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్, యజమానిపై కేసు నమోదైంది. ఏ-1 అయిన డ్రైవర్ లక్ష్మయ్యను పోలీసులు అరెస్టు చేయగా.. తాజాగా వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌ను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయన్ను కోర్టులో హాజరుపర్చి తదనంతరం రిమాండ్‌కు తరలించారు.

# వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం



**కడప, నవంబర్ 08:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో తప్పుడు కేసులు నమోదు చేసిన ఇద్దరు పోలీసులపై చర్యలకు ఉపక్రమించారు పోలీస్ ఉన్నతాధికారులు. ఈ క్రమంలోనే ఈ ఇద్దరు పోలీసులపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం రాజుపాలెం పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు.వివేకా హత్య కేసులో సునీత, రాజశేఖర్ రెడ్డి దంపతులు, అప్పటి విచారణాధికారి రామ్ సింగ్ లపై తప్పుడు కేసు నమోదు చేయడానికి ఈ ఇద్దరు పోలీస్ అధికారులు కారకులు. అప్పట్లో సునీత రాజశేఖర్ రెడ్డి దంపతులు, విచారణాధికారి రామ్ సింగ్‌లు తమను వేధిస్తున్నారని వివేకా పీఏ కృష్ణా రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ అంశంలో ముగ్గ రిపైనా తప్పుడు కేసు నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే తాజాగా చర్యలకు ఉపక్రమించారు.

# తుఫాను నష్ట పరిహారంపై మంత్రి కీలక ప్రకటన



**అమలాపురం, నవంబర్ 8:** మొంథా తుఫాను సమయంలో జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు. శనివారం నాడు డీఆర్‌సీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్క కుటుంబానికి 3000 రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు ఇచ్చి పంపించామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో హెక్టారుకు 20వేల రూపాయల నష్టపరిహారం ఉండగా.. వైసీపీ ప్రభుత్వం రూ.17 వేలకు తగ్గించిందని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 25 వేల రూపాయలు చేశామని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం చేసిన రీ సర్వే వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. వారు చేసిన రిసర్వే వల్ల అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు అతి ప్రధానమైన సమస్య గోదావరి డెల్టా కాలువలని తెలిపారు. ఈ డెల్టా పంట కాలువలు పూడుకుపోవడం వల్ల వ్యవసాయాలు పాడవుతున్నాయని చెప్పారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే ఒక ప్రాజెక్ట్ రూపంలో తీసుకొని నీటిపారుదల వ్యవస్థను బాగు చేసేందుకు ప్రభుత్వ ఆలోచిస్తోందన్నారు. దీని కోసం సమగ్ర సర్వే చేసేందుకు రూ.12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.టిడ్కో ఇళ్ళను అయిదు సంవత్సరాలు మరుగున పెట్టింది గత వైసీపీ ప్రభుత్వమని మండిపడ్డారు. మార్చిలోగా అన్ని ఇళ్ళను పూర్తిచేసి గృహప్రవేశాలు చేయిస్తామని స్పష్టం చేశారు. తుఫాను పంట నష్టపరిహారం అంచనాలు వచ్చాయని.. వాటిని కేంద్రానికి పంపిస్తున్నామని తెలిపారు. కేంద్రం సహకారంతో త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వైసీపీ పేటీఎం బ్యాచ్ మూల్యం చెల్లించుకోక తప్పదు

**అమరావతి:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెంచి పోషిస్తున్న పేటీఎం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. తల్లి, చెల్లిని కూడా వదలకుండా వ్యక్తిత్వ హననం చేయించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. కల్తీమద్యంతో 30 వేల మంది ప్రాణాలు తీసి ఎందరో తల్లులకు గుండెకోత మిగిల్చారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టించి వారిని జైలుకు పంపుతూ.. తల్లిదండ్రులకు ఆవేదన మిగుల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలతో జగన్ చేయిస్తు న్న వికృత చేష్టల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అనురాధ సూచించారు. భాస్కర్ రెడ్డి లాంటి చెంచాలను జగన్ ఎందరిని ప్రయోగించినా.. వారంతా కటకటాల వెనక్కి వెళ్లక తప్పదని తెలిపారు. పనికిమాలిన పేటీఎం బ్యాచ్‌తో ఇంకెంత కాలం విషప్రచారం సాగిస్తారు అని ప్రశ్నించారు. తలా తోక లేకుండా అర్థం లేని వ్యాఖ్యలతో మహిళల్ని కించపరిచే మీరు అసలు మనుషులేనా అని



నిలదీశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదా అని ఆక్షేపించారు.గతంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలో సోషల్ మీడియాకు వైసీపీ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. సోషల్ మీడియాలో టీడీపీ నేతలపై ముఖ్యంగా లోకేశ్, జనసేన అధినేత పవన్‌లపై వైసీపీ సోషల్ మీడియాలో విపరీతంగా పోస్టులు పెడుతూ.. విమర్శలు చేశారు. నాయకులపై వ్యక్తిగత విమర్శలు సైతం చేశారు. అయితే 2024 ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో వైసీపీ ఘోర పరాభవాన్ని మూటకట్టుకుంది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా సొంతం చేసుకోలేక పోయింది. ఈ మేరకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టే వారిపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# భవిష్యత్‌లో వైసీపీ కనుమరుగవడం ఖాయం

**విజయవాడ, నవంబర్ 8:** మాజీ సీఎం జగన్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతిపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడానని.. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, మోసాలను, దోపిడీని ప్రస్తావించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు తనపైన వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా వేదికగా తనపై అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ మెప్పు పొందేందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. అనవసరంగా, అన్యాయంగా, వ్యక్తిగతంగా విమర్శలు చేశారన్నారు. తనపై అనవసరంగా నోరు పారేసుకున్న నాయకులకు తప్పకుండా సమాధానం చెబుతానని వార్నింగ్ ఇచ్చారు. గత ఐదేళ్లలో అడ్డగోలుగా దోచుకున్న అవినీతి వ్యవహారాన్ని మొత్తాన్ని బయట పెడుతానంటూ హెచ్చరించారు. టైంపాస్ రాజకీయాలు చేయన నని. రాష్ట్రం, ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అభివృద్ధిని ఓర్చుకోలేక.గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమిలో అభివృద్ధి జరుగుతుందనేది వాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాని మోడీ సహకారంతో ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు



కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. దేశంలో ఉన్న పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడుల ు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లు రాయలసీమకు కూడా అందిస్తున్నారని తెలిపారు. మోడీ సహకారం, చంద్రబాబు పట్టుదల వల్ల అనేక ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అమరావతి, విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్‌ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అనేది వాస్తవమని తెలిపారు. ఇటువంటి అభివృద్ధిని ఓర్చుకోలేని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం మీద, ప్రజలపైన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని.. వైసీపీ అన్యాయాలు, అక్రమాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. వైసీపీ అంతరించిపోయే పార్టీ అని అందుకే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ బుద్ధి చెప్పడం ఖాయం. భవిష్యత్తులో వైసీపీ కనుమరుగైపోవడం ఖాయ మని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ప్రభుత్వ సంపదను దోచుకుని, దాచుకున్నారని ఆరోపించారు. నిందలు ఎదుటి వాళ్ల మీద వేసి ప్రచారం చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. ఐదేళ్లు అడ్డగోలుగా రాష్ట్రాన్ని పాలించి.. జగన్ ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. వేల కోట్ల రూపాయలతో కడప జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని ఆపే దమ్ము జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికలను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని అన్నారు.

# భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీ పూర్తి చేసేదీ టీడీపీనే

**అనంతపురం, నవంబర్ 8:** భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని. పూర్తి చేసేదీ టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని లోకేష్ చెప్పారు. ఆ మహనీయుని 111వ జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కలుగుతుందని కనకదాస చెప్పేవారని గుర్తు చేశారు. కల్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి



పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు.2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని మంత్రి లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కల్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి సవిత తనతో పోట్లాడుతుంటారని.. బీసీ బిల్లులు వేసుకోమని చెప్పానన్నారు. ఆమె.. శాఖా పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు .నవంబర్ 8న భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా మి ప్రభుత్వం నిర్వహిస్తోంది. కర్ణాటక రాష్ట్రం బాడా గ్రామంలో 1509లో జన్మించిన భక్త కనకదాస అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్నతనం నుంచే శ్రీకృష్ణుడికి పరమ భక్తుడు. సాధారణ ప్రజలకూ అర్థమయ్యేలా ఎన్నో కీర్తనలు, గ్రంథాలను రాశారు. తన జీవితాన్ని శ్రీకృష్ణ పరమాత్మ సేవకు వినియో గించారు. ఈయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి కర్ణాట క ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తుంది. కురబలు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలోనూ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు

# తీరు మార్చుకోండి ఆ ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు ఫైర్

**అమరావతి, నవంబరు8 :** టీడీపీ ఎమ్మెల్యేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. (శనివారం) సీఎం చంద్రబాబు అమరావతిలోని టీడీపీ కార్యాల యానికి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై చర్చించారు సీఎం చంద్రబాబు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేతపై సీఎం సమీక్షించారు. ఈ క్రమంలో పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనడం లేదని సీఎం చంద్రబాబు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు ఇవ్వాలని ఆజ్ఞాపించారు. ఈ మేరకు బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.కొంతమంది ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగా లేదని సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాల్సిందేనని సీఎం హుకుం జారీ చేశారు. పెన్షన్ల పంపిణీలో పాల్గొనని ఎమ్మెల్యేలపై నోటీసులు ఇచ్చి వివరణ తీసుకున్న తర్వాత చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోనని హెచ్చరించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత కార్యకర్తలు, ప్రజలతో ఎమ్మెల్యేలు మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్స్యూరెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు పాల్గొని తీరాల్సిందేనని ఆజ్ఞాపిం చారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలనే కాకుండా సీనియర్‌గా పనిచేసిన కార్యకర్తలను కూడా కలుపుకె ళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో ప్రతి శుక్రవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాల్సిం దేనని సీఎం దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు ఎవరైనా పాల్గొనకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వివరణ తీసుకోవాలని, తన దృష్టికి కూడా తీసుకురావాలని సీఎం ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఉన్న నిధుల కొరతపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.




# మీ నాన్నను జైలులో పెట్టారని కనిపించిన వాళ్లందర్నీ జైల్లో పెట్టిస్తావా

**తిరుపతి నవంబరు8 :** ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. నారా లోకేశ్‌కు కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలియదని ఆరోపించారు. లోకేశ్ రెడ్‌బుక్‌కు, అరెస్టులకు భయపడేవాళ్లు ఎవరూ లేరని అన్నారు. అప్పుడు మీ నాన్నను అరెస్టు చేశారని.. కనిపించిన వాళ్లందర్నీ అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. లోకేశ్ ప్రతిఫలం అను భవించక తప్పదని హెచ్చరించారు. తిరుపతిలో మాజీ మంత్రి అంబటి రాంబాబు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేశ్ రెడ్‌బుక్ రాజ్యాంగానికి వైసీపీలో ఏ ఒక్కరూ భయపడరని అన్నారు. మా పార్టీ నాయకులపై అన్యాయంగా, అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి జైలులో పెడుతున్నారని తెలిపారు. అధికారం ఉంది కదా అని తప్పుడు కేసులు పెడతామని చూస్తే దీని ప్రతిఫలం కచ్చితంగా అనుభవించక తప్పదని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని.. అధికార మదంతో లోకేశ్ ఉన్నాడని విమర్శించారు.తన తల్లి నారా భువనేశ్వరిని అవమానించాడంటూ లోకేశ్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని అంబటి రాంబాబు విమర్శించారు. నేను ఈ రోజు ఆయన తల్లిని అవమానించలేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణ చేయించుకోండని సూచించారు. మీ నాన్న చంద్రబాబు నాయుడిని జైల్లో పెట్టారని.. కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతావా? అని ప్రశ్నించారు. ఎంతమందిని జైలులో పెడతారని.. జైల్లో పెడితే బయటకు రాలేమా.. మీరు ఏమైనా చంపేస్తారా? జైలులో నుంచి మీ నాన్న చంద్రబాబు బయటకు రాలేదా అని మండిపడ్డారు.ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత మొదలైందని అంబటి రాంబాబు అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని తెలిపారు. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని అమలు ఏయడం లేదనే ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. వైఎస్ జగన్ పర్యటనకు లక్షలాది మంది స్వచ్ఛందంగా తరలివస్తున్నారని తెలిపారు. ఆయన్ను ఓడించామనే బాధతో ప్రజలు ఈ సభలకు తరలివస్తున్నారని చెప్పారు. వచ్చే మూడేళ్లలో వైసీపీ ఎంత బలపడుతుందో ఊహించుకోండని వ్యాఖ్యానించారు.



# పాక్ అణుకేంద్రంపై దాడిని ఇందిరా గాంధీ అడ్డుకుంది



**న్యూ ఢిల్లీ :** అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి రిచర్డ్ బార్లో సంచలన వ్యాఖ్యలు చేశారు. దాయాది పాకిస్థాన్ అణు ఆశయాన్ని అడ్డుకునేందుకు భారత్-ఇజ్రాయెల్ కలిసి చేసిన రహస్య ప్రణాళికను అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తిరస్కరించినట్లు చెప్పారు. అప్పటి ప్రభుత్వం ఈ ఆపరేషన్‌ను తిరస్కరించడాన్ని ఆయన సిగ్గు చేటుగా అభివర్ణించారు. పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్నిబాంబులతో ధ్వంసం చేసేందుకు రూపొందించిన ఈ ఆపరేషన్‌కు ఇందిర ఆమోదం తెలిపి ఉంటే ప్రపంచానికి ఎన్నో సమస్యలు తప్పి ఉండేవని ఆయన అభిప్రాయపడ్డారు. 1980లో పాక్ రహస్య అణు కార్యకలాపాలను అభివృద్ధి చేస్తున్న సమయంలో అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో బార్లో పనిచేశారు. అయితే, ఆసమయంలో ఈ ప్రణాళిక గురించి తాను విన్నట్లు ఓ ఇంటర్వ్యూలో బార్లో తెలిపారు. 'ఆసమయంలో నేను ప్రభుత్వ సర్వీసులో లేను. కానీ ఇంటెలిజెన్స్ వర్గాల్లో ఈ ఆపరేషన్ గురించి విన్నాను. అది కార్యరూపం దాల్చలేదు. ఇందిరా గాంధీ ఈ ప్రణాళికను అడ్డుకున్నారు. అలా చేయడం సిగ్గుచేటు. ఆ ఆపరేషన్‌ను ఆమోదించి ఉంటే చాలా సమస్యలు పరిష్కారమయ్యేవి' అని ఆయన వివరించారు. నివేదికల ప్రకారం.. పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్ని బాంబులతో ధ్వంసం చేసేందుకు ఇజ్రాయెల్, భారత్ ప్లాన్ చేశాయి. అణ్వాయుధాలను పాక్ అభివృద్ధి చేయకుండా, వాటిని ఇతర దేశాలకు అందించకుండా నిరోధించేందుకు దాడి చేయాలని ప్రణాళిక రచించాయి. అయితే, ఈ రహస్య ఆపరేషన్‌ను అప్పటి భారత ప్రభుత్వం అడ్డుకుంది. అణు కార్యక్రమ రూపశిల్పి ఏక్యూ ఖాన్ నేతృత్వంలో అభివృద్ధి చెందిన కహూతా కేంద్రం.. చివరికి పాకిస్థాన్‌ను అణ్వస్త్ర దేశంగా మార్చింది. 1998లో పాకిస్థాన్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో అధ్వానస్థితిలో వాయు కాలుష్యం శ్వాస తీసుకోవడంలో ప్రజల ఇబ్బందులు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ-ఎన్సీఆర్‌లో గాలి నాణ్యత అధ్వాన స్థాయిలో నమోదవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా ఢిల్లీలో కాలుష్యం కేటరిగీలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం. శనివారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 355గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 332గా, అలీపూర్ వద్ద 316, అశోక్ విహార్‌లో 332, ఇండిగా గేట్ వద్ద ఏక్యూ 322గా, పాలెం ప్రాంతంలో 320, ధౌలా కువాన్‌లో 269, అశోక్ విహార్ ప్రాంతంలో 332, బవానాలో 366, బురారి క్రాసింగ్ వద్ద 345, ఛాందిని చౌక్ ప్రాంతంలో 354, ద్వారకా సెక్టార్-8లో 310, ఐటీఓ ప్రాంతంలో 337, జహంగీర్‌పురిలో 342, ముండ్కా ప్రాంతంలో 335, నరేలా వద్ద 335, ఓఖ్లా ఫేజ్-2లో 307, పట్పర్‌గంజ్ వద్ద 314, పంజాబీ బాగ్ 343, ఆర్‌కే పురంలో 321, రోహిణి ప్రాంతంలో 336, సోనియా విహార్ వద్ద 326గా ఏక్యూఐ వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. కాలుష్య స్థాయిలు తీవ్రస్థాయిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం కష్టతరంగా ఉందని స్థానిక నివాసి కరణ్ శర్మ అనే వ్యక్తి తెలిపారు. ఈ పరిస్థితి పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'ఢిల్లీలో కాలుష్యం చాలా ఎక్కువగా ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. సంబంధిత విభాగాలు తీసుకోవడం లేదు. ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి' అని అతను కోరారు.

# జమ్ముకశ్మీర్‌లో భారత ఆర్మీ 'ఆపరేషన్ పింపుల్'- ఇద్దరు ఉగ్రవాదులు హతం



**జమ్ముకశ్మీర్ :** జమ్ముకశ్మీర్‌లోని కుప్వాడాలో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సైన్యం భగ్నం చేసింది. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని పేర్కొన్నారు. కుప్వాడాలోని కెరాన్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదులు చొరబాటుకు యత్నిస్తున్నట్టు శుక్రవారం నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ముష్కరులను అడ్డుకునేందుకు 'ఆపరేషన్ పింపుల్' కింద శుక్రవారం(నవంబర్ 7న భారత్? ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో శనివారం ఉదయం ఉగ్రవాదులు ఎదురుపడి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. కెరాన్ సెక్టార్‌లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్టు చినార్ కార్ప్స్ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అంతకుముందు నవంబర్ 5న కిష్తివాడ్ జిల్లా ఛత్రులోని కల్బన్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. కిష్తివాడ్‌లోని ఛత్రు ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు కొన్ని నెలలుగా నక్కి ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న వెంటనే భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, కశ్మీర్ పోలీసుల సంయుక్త బృందాలు ఆరేషన్ ఛత్రును ప్రారంభించాయి. ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఇక జులైలో జమ్ముకశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వారిలో ఒకరు గతేడాది సోనామార్గ్ సొరంగం వద్ద ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాది. మరొకరు పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ సాహా అలియాస్ హాషీం ముషాగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. హర్వాన్ ప్రాంతంలో పహల్గాం ఉగ్రదాడిలో ఉగ్రవాదులు ఉపయోగించిన పరికరాలు వంటి అనుమానాస్పద కమ్యునికేషన్లను బలగాలు గుర్తించాయి. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్ మహదేవ్ పేరుతో సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టాయి. జమ్ముకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించా యి. ఈ క్రమంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందాలు ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించాయి. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆ ముగ్గురిని బలగాలు అంతమొందించాయికాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్ముక శ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. పర్యటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. 25 మంది పర్యటకులు పొట్టనపెట్టుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఉగ్రవాదులు తామే దాడికి పాల్పడినట్లు ప్రకటించారు. ఆ తర్వాత తమ ప్రకటనను వెనక్కి తీసుకున్నారు. ఈ దాడికి ప్రతీకారంగా సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసింది.

# డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ, నవంబర్ 8:** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ (శనివారం) అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన ఖాతాలో వెల్లడించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

# బీజేపీ ఎంపీ రవి కిషన్‌తో లాలూ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ భేటీ



**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల వేళ సంచలన పరిణామం జరిగింది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్, బీజేపీ ఎంపీ రవి కిషన్‌తో భేటీ అయ్యారు. శుక్రవారం రోజు పట్నా ఎయిర్‌పోర్టులో వీరిద్దరు సమావేశమయ్యారు. ఈ భేటీపై విలేకరులతో తేజ్ ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ, తాను బీజేపీ ఎంపీ రవి కిషన్‌ను కలవడం ఇదే తొలిసారి అన్నారు. అయితే శివ భగవానుడిపై భక్తి విషయంలో తాను, రవి కిషన్ ఒకే కోవకు చెందిన వాళ్లమని చెప్పారు. తామిద్దరం కూడా నుదుటిపై ఒకటే బొట్టును పెట్టుకుంటా మన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించే ఎవరితోనైనా కలుస్తా : తేజ్ ప్రతాప్'మీరు బీజేపీతో చేతులు కలుపుతారా ' అని విలేకరులు ప్రశ్నించగా, బిహార్‌లో నిరుద్యోగాన్ని నిర్మూలించే ఎవరితోనైనా తాను కలుస్తానని తేజ్ ప్రతాప్ యాదవ్ స్పష్టం చేశారు. 'లాలూ పెద్ద కుమారుడైన మీరు కుటుంబంలో అన్యాయానికి గురయ్యానని భావిస్తున్నారా ' అని అడగగా, అలాంటి ప్రశ్నలను ఇప్పుడు అడగొద్దని విలేకరులకు సూచించారు. ఇది ఎన్నికల సమయమని, మంచికి, చెడుకు మధ్య తేడాను గుర్తించగల విచక్షణ తెలివైన బిహార్ ఓటర్లకు ఉందన్నారు. 'కొందరు సీనియర్ బీజేపీ నేతలు కూడా మిమ్మల్ని మెచ్చుకుంటున్నారు కదా అని తేజ్ ప్రతాప్‌ను అడగగా, బీజేపీ ఎంపీ రవి కిషన్ కలుగజేసుకొని 'మంచి మనసు వల్లే తేజ్ ప్రతాప్‌కు ప్రజల నుంచి ఇలాంటి మన్ననలు లభిస్తున్నాయి' అని చెప్పారు. బీజేపీ, ప్రధాని మోదీ తలుపులను తెరిచి ఉంచారు : రవి కిషన్'బీజేపీతో తేజ్ ప్రతాప్ కలిసి ముందుకు సాగుతారా ' అని రవి కిషన్‌ను విలేకరులు అడగగా, ఈ విధంగా సమాధానిమిచ్చారు. 'ఏదైనా జరగొచ్చు. భోలేనాథ్ భక్తులందరి కోసం బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తలుపులను తెరిచి ఉంచారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయదల్చిన వారికి మేం సదా స్వాగతం పలుకుతాం. వ్యక్తిగత అజెండాతో రాజకీయాలు చేసేవారికి ఈ అవకాశం లేదు' అని బదులిచ్చారు.

# లాంతరు గుడ్డి వెలుతురులో నేరాలకు చెక్



**మోతిహారి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లాంతరు (ఆర్జేడీ గుర్తు) గుడ్డి వెలుతురులో నేరగాళ్లు ఇంకెంతమాత్రం నేరాలు చేయడం కుదరని ఓటర్లు చాలా స్పష్టంగా చెప్పారని చురకలు వేశారు. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా బిహార్‌లోని మోతిహారిలో ఆయన శనివారంనాడు ప్రచారం చేశారు. తొలి దశ పోలింగ్ నవంబర్ 6న ముగియడంతో ట్రెండ్స్ వెలువడుతున్నాయని, లాంతరు గుడ్డి వెలుగుల్లో ఇంకెంతమాత్రం నేరాలకు తావులేదని ప్రజలు చాలా స్పష్టంగా చెప్పారని యోగి అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలవడం, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఎల్ఈడీ వెలుగుల్లో మెరిసిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్షరాస్యత, అభివృద్ధి కుంటుపడటానికి ఆర్జేడీ, కాంగ్రెస్‌లది సమ బాధ్యత అని ఆదిత్యనాథ్ తప్పుపట్టారు. బిహార్‌కు ఎంతో సమున్నతమైన చరిత్ర ఉందని, ప్రపంచానికి నలందా యూనివర్శిటీని ఇచ్చిందని, ఇక్కడే గౌతమబుద్ధునికి జ్ఞానోదయమైందని చెప్పారు. సుపరిపాలన అనే బలమైన పునాదులపై అభివృద్ధి బిహార్ నిర్మాణానికి ఎన్డీయే ప్రభుత్వం తప్పనిసరని అన్నారు. మోతిహారి ప్రజల ఆదరణ చూస్తుంటే మరోసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తోందని పేర్కొన్నారు. కాగా, బిహార్ రెండవ దశ పోలింగ్ నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# బిహార్ తొలిదశలో 65.05శాతం పోలింగ్ - ఫైనల్ ఓటింగ్‌ను వెల్లడించిన ఈసీ




**బిహార్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో ఓటర్ల ఉత్సాహం ఉట్టిపడిందనే చెప్పాలి. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ శాతం నమోదైంది. శనివారం తొలి దశ పోలింగ్ ఫైనల్ ఓటింగ్ శాతాన్ని ఈసీ వెల్లడించింది. నవంబర్ 6న జరిగిన ఎన్నికల్లో మొత్తం 65.08 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెల్లడించారు. ఇప్పటివరకు బిహార్‌లో జరిగిన ఏ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇంతటి అధిక ఓటింగ్ నమోదు కాలేదని పేర్కొన్నారు. 2000 ఎన్నికల్లో నమోదైన 62.57 శాతం టర్నౌట్‌ను ఈసారి అధిగమించిందని తెలిపారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో సగటు పోలింగ్ శాతం 57.29 కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో అది 56.28 మాత్రమేనని ఎన్నికల కమిషన్ గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఈసారి బిహార్ ప్రజల్లో ఓటింగ్‌పై ఆసక్తి గణనీయంగా పెరిగిందని స్పష్టమవుతోంది. పోలింగ్‌లో 7.79 శాతం పెరుగుదల 2020తో పోల్చితే నమోదైందని, లోక్‌సభ ఎన్నికల కంటే 8.8 శాతం ఎక్కువ మంది ఈసారి ఓటు వేశారని అధికారిక నివేదికలు తెలియజేశాయి. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 18 జిల్లాల 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగగా, మొత్తం ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయింది. ఎక్కడా పెద్ద ఎత్తున అశాంతి లేదా రీపోలింగ్ అవసరం రాలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 121 నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు , 121 జనరల్ అబ్జర్వర్లు సమక్షంలో అన్ని రికార్డులు పరిశీలించగా ఎటువంటి లోపాలు, అక్రమాలు గుర్తించలేదని తెలిపింది."ఫార్మ్ 17) వంటి పత్రాల పరిశీలన పారదర్శకంగా జరగాలని మార్గదర్శకాలు జారీ చేశాం. అన్ని అభ్యర్థులకు సమీక్ష తేదీ, సమయం, స్థలం ముందుగానే తెలియజేశాం. ఎటువంటి ఫిర్యాదులు లేదా రీపోలింగ్ డిమాండ్లు రాలేదు" అని ఎన్నికల కమిషన్? పేర్కొంది. అయితే జిల్లాల వారీగా చూస్తే, ముజఫర్‌పుర్ జిల్లా అత్యధికంగా 71.81 శాతం ఓటింగ్‌తో రికార్డు సృష్టించగా, పట్నా జిల్లాలో అత్యల్పంగా 59.02 శాతం నమోదైంది. దేశంలోని మూడో అత్యధిక జనాభా గల బిహార్‌లో ఓటర్ల భాగస్వామ్యం ఎన్నికల చరిత్రలో మైలురాయిగా నిలిచింది.

# ఆయన సమ్‌థింగ్ స్పెషల్




**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికాలో అధికార రిపబ్లికన్‌కు గట్టి షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఇటీవలే అక్కడ జరిగిన పలు ఎన్నికల్లో భారత సంతతికి చెందిన డెమోక్రాట్లు గెలుపొందారు. ప్రతిష్టాత్మకంగా భావించే న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికల్లోనూ భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ ఎన్నికైన విషయం తెలిసిందే. అంతేకాదు పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో ట్రంప్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు అప్రమత్తమయ్యారు. అమెరికాలోని ఓహియో గవర్నర్‌గా పోటీ చేయనున్న భారతీయ మూలాలు ఉన్న నాయకుడు వివేక్ రామస్వామి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వ్యాపారవేత్త నుంచి రాజకీయ నేతగా మారిన వివేక్ రామస్వామి ఓహియో రాష్ట్ర గవర్నర్‌గా అద్భుతంగా పనిచేస్తారని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాదు వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు

# మహారాష్ట్రలో భూ కుంభకోణాల కలవరం



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో వరుసగా భూ కుంభకోణాలు వెలుగులోకి రావడం రాజకీయంగా కలకలం రేపుతోంది. మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి అజిత్ పవార్ తనయుడు పార్థ పవార్‌కు చెందిన సంస్థకు రూ.1800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.300 కోట్లకే కేటాయించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న సమయంలోనే మరో భూ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్?నాయక్ రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.3 కోట్లకే దక్కించుకున్నట్లు కాంగ్రెస్ ఆరోపించింది. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయందర్‌లో దాదాపు రూ.200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ.3 కోట్లకు కొనుగోలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ ఆరోపించారు. ఆ భూమిని ఓ విద్యాసంస్థను ఏర్పాటు చేయండ కోసం కొనుగోలు చేశారని అన్నారు. ఒక మంత్రి తన సొంత విద్యా సంస్థ కోసం అలాంటి భూమిని సేకరించగలరా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రస్తుత పరిస్థితిని వచ్చి చూడండి అంటూ వ్యాఖ్యలుచేశారు. అయితే ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. దీని గురించి తాను కూడా విన్నానని కానీ, దీనిపై ఇప్పటివరకు ఎవరినుంచి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. ఆరోపణలను రుజువు చేసే పత్రాలను ఉంటే చూపించాలని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం కాకుండా, మీడియా ముందుకొచ్చి ఆరోపణలు చేసేందుకు సమయం కేటాయిస్తున్నారని అన్నారు. దీనికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తాము తప్పక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఎపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృధా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్ప నిజంగానే వారిని ఉద్దరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది.గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళ్లు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నపుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల



పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం వ్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్థల్ల దుస్తజతి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చు తున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఎ.ఎన్.ఎం లు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నిజానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందివ్వాలి. తద్వారా సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలి. బడులు లేక, ఉన్నాబడుల్లో టీచర్లు లేక, అసంపూర్ణ భవనాలు, చాలీచాలని వసతులు ఎక్కడికి వెళ్లినా దర్శనమిస్తున్నాయి. తాగునీటిది పెద్ద సమస్య. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పిల్లలు రోగాల బారినపడి పిట్టల్లా రాలిపోవడం చూస్తున్నాం. విషజ్వరాలు, పచ్చకామెర్లు, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ రంగంపై నిర్లక్ష్యం తగదు. ఎప్పటికప్పుడు మౌలిక వసతులు కల్పించే విషయంలో బ్జడెట్ కేటాయింపులు పెంచాలి. పెరుగుతున్న ధరల కు అనుగుణంగా, మరమ్మతులు, వైద్య అవసరాలు, పోషక విలు వలతో కూడిన మెనూ చార్జీల పెంపునకు నిధులు వుండాలి.

# వియత్నాంలో బీభత్సం సృష్టించిన తుపాన్

## - వేలాదిగా నేలమట్టం అయిన ఇళ్లు

**న్యూఢిల్లీ,నవంబర్8:** ఫిలిప్పీన్స్ దేశాన్ని అతలాకుతలం చేసిన కాల్మెగీ తుపాను వియత్నాంలో కూడా బీభత్సం సృష్టించింది. గియా లాయ్, డాక్ లక్ ప్రావిన్సుల్లో వేల కొద్దీ ఇళ్లు దెబ్బతిన్నాయి. వాటి పైప్పులు తుపాను గాలులకు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. గంటకు దాదాపు 149 కిలోమీటర్ల వేగంతో భయానక గాలులు వీచడంతో ప్రజలు బెంబేలు పడ్డారు. వియత్నాం ఎదుర్కొన్న భారీ తుపాన్లలో ఇదీ ఒకటని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుపానుతో ఎంత నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. సుమారు 2600 ఇళ్లకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఒక్క గియా లాయ్ ప్రావిన్స్‌లోనే సుమారు 2400 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. 57 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు. డాక్ లాక్ ప్రావిన్స్‌లో ముగ్గురు, గియా లాయ్ ప్రావిన్స్‌లో ఇద్దరు మరణించారు. పొరుగున ఉన్న కాంగ్ ఎన్‌గాయ్ ప్రావిన్స్‌లో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తుపాను బీభత్సానికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చెట్లు నేలకూలడం, విద్యుత్ తీగలు తెగడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. భీకర గాలుల ధాటికి అనేక ఇళ్ల అద్దాలు




పగిలిపోయాయి. ఇక కాల్మెగీ కారణంగా ఫిలిప్పీన్స్‌లో దాదాపు 200 మంది మరణించారు. 135 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఈ వారం మొదట్లో ఫిలిప్పీన్స్ తీరాన్ని తాకిన కాల్మెగీ తుపాను ఆ తరువాత వియత్నాంలో బీభత్సం సృష్టించింది. ప్రస్తుతం కాస్త బలహీనపడి పొరుగున ఉన్న కాంబోడియాలో ప్రవేశించింది. అయితే, ఫిలిప్పీన్స్‌కు సమీపంలోని సముద్ర జలాల్లో మరో తుపాను రూపుదిద్దుకుంటుండటంతో దేశ ప్రధాని ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం జాతీయ ఎమ్జర్గ÷న్సీ ప్రకటించారు. వాతావరణ మార్పుల కారణంగా ఆగ్నేయ ఆసియాలో తుపాన్లు, వరదల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

## వృధ్యాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన

**న్యూయార్క్,నవంబర్8:** జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాంసిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సాన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సాన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి




తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయో టెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పోసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించి తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

# గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి

**న్యూయార్క్,నవంబర్8:** ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహాయోలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్‌పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యాహకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది వివేక్‌పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ పోస్టు పెట్టారు. 'నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం' అని ప్రశంసలు కురిపించారు. ఒహాయో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. 'మీ రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు' అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు.ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అమెండ్‌మెంట్‌కు (తుపాకీని కలిగి ఉండే హక్కు) రక్షణగా నిలుస్తారని కూడా ట్రంప్ చెప్పారు. అమెరికన్లను వివేక్ ఎప్పుడూ నిరాశ పరచరని హామీ ఇచ్చారు.

# ప్రాణాలు కాపాడాల్సిన నర్స్

## - నర్స్ పాపానికి పదిమంది పేషెంట్లు ఔట్

**బెర్లిన్,నవంబర్8:** రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది.ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది. 2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతు న్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది.



## చెకుముకి పోటీల్లో విశ్వశాంతి విద్యార్థులకు బహుమతులు




**సత్తుపల్లి:** విద్యార్థులలో శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో చెకుముకి సంబరాలు పేరిట ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 7న పాఠశాల స్థాయిలో 8 ,9 ,10 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈనెల 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయి, డిసెంబర్ 12, 13, 14 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని సత్తుపల్లి మండల కోఆర్డినేటర్ కంభంపాటి వెంకటేష్ తెలిపారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, ప్రావీణ్యతను పెంచడానికి, వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ధృక్పథాన్ని పెంచడానికి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారను. రాష్ట్రంలో 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు సుమారు 6 లక్షల మంది ఈ పోటీలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు బహుమతులతో అభినందించారు.

## వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన




**జూలూరుపాడు:** కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామ గిరిజన రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకమైన వ్యవసాయ యాంత్రీకరణపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బ ంగా గిరిజన రైతు గ్రూపులకు యంత్ర తాలను అందజేశారు. రామచంద్రపురం నుంచి 30 మంది గిరిజన రైతులను ఒక గ్రూపుగా చేసి గ్రూపునకు పవర్ టిల్లర్, తైవాన్ స్ప్రే యర్, బ్యాటరీ స్ప్రేయర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్. హార్టికల్చర్ సైంటిస్ట్ శివ, జూలూరుపాడు క్లస్టర్ రైతులు మందిరకల జోగా రావు, మల్కం రాములు, అర్థం బాలకృష్ణ, కోడం సాయి, ఈసం రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం ఆధునిక సాంకేతికతతో కృషివాస్ యాప్

- దమ్మపేటలో పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం: కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం:** రైతులకు ఆధునిక సాంకేతికతో కృషి నివాస్ యాప్‌ను ప్రవేశపెట్టడం జరుగుతుందని, యాప్ ద్వారా తాము సాగు చేస్తున్న పంటల్లో ఎలాంటి సమస్యలు అయినా పరిష్కరిం చుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ యాప్ గురించి జిల్లా కలెక్టర్ జీతేష్ పాటిల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, జిల్లా ఉద్యాన అధికారి కిషోర్‌లకు గూగుల్ మీట్ ద్వారా కృషి వాస్ ప్రతినిధిలు శ్రీకాంత్, ఆదర్శ్‌లు శనివారం వివరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాప్ ద్వారా పంటల భౌతిక, జీవ సంబంధ వత్తిడిలను శాటిలైట్ ద్వారా ముందస్తు హెచ్చరికలు రూపంలో ఇస్తారని, తదనుగుణంగా రైతులు పంటలో ఉన్న సమస్యలను గుర్తించి, సమస్య ఉన్న చోట తగు చర్యలు తీసుకొని పంటను కాపాడుకోవచ్చునన్నారు. కృషివాస్ యాప్ లక్ష్యం రైతులకు మొబైల్ ద్వారా హెచ్చరికలు, నావిగేషన్ మొదలైన వాటిలో జియో ట్యాగింగ్/యాప్ ఇన్‌స్టాలేషన్‌పై శిక్షణ ఇవ్వడం అన్నారు. ఇది తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అని,
దమ్మపేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసినట్లు చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈ యాప్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. గూగుల్ మీట్‌లో అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్, దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎచ్ఇఓ ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్

### తప్పిన పెను ప్రమాదం






**సత్తుపల్లి:** ఇటీవలి కాలంలో బస్సు, లారీలు ఢీకొట్టి జరుగుతున్న ప్రమాదాల్లో ఎంతోమంది ప్రయాణీకుల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి సంఘటనే శనివారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు చౌరాస్తాలో చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీ కొట్టిన సంఘటనలో పెనుప్రమాదం తప్పింది. సత్తుపల్లి డిపో ఆర్టీసీ బస్సు సత్తుపల్లి నుండి తిరువూరు వెళుతుండగా మర్లపాడు రింగ్ సెంటర్లోకి రాగానే సత్తుపల్లి నుంచి విజయవాడ వెళ్తున్న టిప్పర్ బస్సుని ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్‌కి గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పెద్ద ప్రమాదం జరగలేదు. పెనుప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న వేంసూరు పోలీసులు ప్రమాద స్థలంలో ఉన్న వాహనాలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్

- ఏజెన్సీ ప్రాంతంలో సేవలు అద్భుతం
- సిఆర్ఎం జాతీయ బృందం కితాబు











**భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృంద సభ్యులు డాక్టర్ జి.బి.సింగ్ కొనియాడారు. ఇటీవల జిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర స్థాయి బృంద సభ్యులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. అన్ని స్థాయిలలో సిబ్బంది ఎంతో శ్రద్ధ, అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారన్నారు. వైద్య సేవలపై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని, ఆసుపత్రులలో వార్డులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్‌లు చాలా బాగా నిర్వహిస్తున్నారని, సానిటేషన్ కూడా బాగుందని కితాబిచిన్నట్లు తెలిపారు. డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని, అన్ని సెంటర్స్‌లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయనే విషయాన్ని గమనించామని పేర్కొన్నారన్నారు. ఇల్లందు ఆసుపత్రిలో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్, మత్తు వైద్యులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం, టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని నివేదికలో పేర్కొన్నట్లు అధికారులు చెప్పారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ, ఎస్ఎన్‌సియు, ఎన్ఆర్‌సి, ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా, ఆదర్శంగా ఉన్నాయన్నాని ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారన్నారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడినట్లు తెలిపారు. అన్ని స్థాయిలలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఆర్ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాస్‌లైన్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళి




**జూలూరుపాడు:** సిపిఎంఎల్ మాస్‌లైన్ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గుండ్లరేవు గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని గ్రామ సీనియర్ నాయకులు మలకం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు అనంతరం మండల నాయకులు తాటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు బానోతు ధర్మ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు, దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. దేశంలో అణగారిన పేదలను సమీకరించి వారికి భూమిపంచిన చరిత్ర భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని చెప్పారు. 1969 నుండి నేటి వరకు చారు మజుందార్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, రవన్న, డివికె కాచనపల్లి అమరవీరులు, ముసిమీ అమరవీరులు, చంద్ర కృష్ణమూర్తి, ఎల్లన్న, పగడాల వెంకన్న వంటి అనేక మంది అమరులయ్యారన్నారు. వారి ఆశ సాధనలో పనిచేయాలని, అప్పుడే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, మండల నాయకులు నరసింహ రావు, ధనవంతురావు, బానోతు వీరు, మలక వెంకటేశ్వర్లు, స్వామి సతీష్, తెల్లం కృష్ణయ్య, పాపారావు, ముక్తి జగదీష్, గుగులోతు బాలు, బాలకోటి వెంకటేష్, అప్పారావు, భద్రయ్య, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జింకలగుడెం లో ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పాల్గొన్న జవ్వాజి నాగరాజు



**వైరా(నవంబర్ 08):-** వైరా మండలం జింకలు గూడెం గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు జవాజి నాగరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను మంత్రివర్గంతో కలిసి ప్రజలకు అందిస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య,
దుగ్గిరాల శ్రీనివాసరావు, జవ్వాజి వెంకటేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్, మమ్మద్ మీరా,
షేక్ సమూల్లా ,షేక్ నాగుల మీరా, షేక్ యాకోవలి ,షేక్ రఫీ షేక్ మహబూబ్ అలీ ,షేక్ ఇమామ్ సాహెబ్ షేక్ కరీం ,షేక్ హుస్సేన్ ,ఎస్ డి కరీం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేరేడు విత్తనాల పొడిని ఇలా వాడండి.. అనేక రోగాలకు విరుగుడుగా పనిచేస్తుంది



నేరేడు పండ్లు మనకు కేవలం వేసవి సీజన్‌లోనే లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను, ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. నేరేడు పండ్లను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు. అయితే నేరేడు పండ్లలో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ విత్తనాలను అద్భుతమైన ఔషధంగా చెబుతారు. వీటిని కూడా ఒక మూలికగా పరిగణిస్తారు. నేరేడు విత్తనాల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేదంలో ఈ విత్తనాలను పలు ఔషధాల తయారీకి కూడా ఉపయోగిస్తారు. అయితే మనకు మార్కెట్‌లో నేరేడు విత్తనాలకు చెందిన పొడి లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు ఈ పొడి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది మనకు అనేక లాభాలను అందిస్తుంది.

దయాబెటిస్ ఉన్నవారికి..నేరేడు విత్తనాల పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. భోజనానికి 30 నిమిషాల ముందు దీన్ని తాగాలి. రోజుకు 2 సార్లు ఇలా తాగాల్సి ఉంటుంది. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నేరేడు విత్తనాలను ఈ విధంగా పొడి చేసి ఉపయోగిస్తే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ పొడిలో జంబోలైన్, జంబోసైన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి. ఈ పొడిని రోజూ తీసుకోవడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దయాబెటిస్ కారణంగా రోగుల్లో ఉండే అతిదాహం, అతి మూత్ర విసర్జన వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

జీర్ణ వ్యవస్థకు..నేరేడు విత్తనాల పొడిని తీసుకోవడం వల్ల శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ఈ పొడి యాస్ట్రింజెంట్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. ముఖ్యంగా పేగుల్లో వచ్చే వాపులు తగ్గిపోతాయి. విరేచనాల నుంచి బయట పడవచ్చు. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. ఆయా భాగాల్లో ఉండే మ్యూకస్ పొర రక్షించబడుతుంది. ఈ విత్తనాల పొడిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల వాపులు తగ్గి గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

లివర్ ఆరోగ్యానికి..నేరేడు విత్తనాల పొడిని రోజూ తీసుకుంటే లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. అలాగే ఈ పొడిని తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. నేరేడు గింజల పొడిని రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది.

## ప్రో బయోటిక్ ఆహారాలు అంటే ఏమిటి వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి

మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలన్నా, జీర్ణ సమస్యలు లేకుండా ఉండాలన్నా జీర్ణ వ్యవస్థ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా లేకపోతే కేవలం జీర్ణ సమస్యలు మాత్రమే కాకుండా పలు ఇతర వ్యాధులు కూడా వస్తాయి. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అజీర్తి వస్తుంది. అంతేకాకుండా ఆహారం కొవ్వుగా మారి పేరుకుపోతుంది. దీంతో అధిక బరువు పెరుగుతారు. ఇలా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం ఇతర వ్యాధుల వ్యాప్తికి కూడా అనుసంధానమై ఉంటుంది. కనుక జీర్ణ వ్యవస్థను ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. అయితే అందుకు మంచి బ్యాక్టీరియా ఎంతో మేలు చేస్తుంది. మన జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా రెండూ ఉంటాయి. కానీ మనం తినే పలు ఆహారాల వల్ల వీటి స్థాయిలు మారుతాయి. ఈ క్రమంలోనే చెడు బ్యాక్టీరియా తగ్గాలన్నా, మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందాలన్నా పలు ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.పాలు లేదా పాల ఉత్పత్తులను ప్రో బయోటిక్ ఫుడ్స్‌గా చెబుతారు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. రోజూ భోజనం చివర్లో పెరుగు తింటుండాలి. లేదా మజ్జిగను సైతం తాగవచ్చు. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తినాలి. ఈ విధంగా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పులిసిన ఆహారాలను తీసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా ఇడ్లీలు, దోశలకు పెట్టే పిండి పులిసేలా చూడాలి. అలాంటి పిండితో తయారు చేసిన ఆహారాలను తింటున్నా కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. అలాగే సోయా ఉత్పత్తులు, ఊరగాయలు, కొంబుచా టీ వంటి ఆహారాలను రోజూ తీసుకుంటున్నా



కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది.రోగ నిరోధక వ్యవస్థకు..మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందించే ఆహారాలను ప్రో బయోటిక్ ఫుడ్స్‌గా పిలుస్తారు. ఇవి కేవలం జీర్ణ వ్యవస్థకు మాత్రమే కాకుండా ఇతర అవయవాలకు కూడా లాభాలను అందిస్తాయి. ప్రో బయోటిక్ ఆహారాలను తింటుంటే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థలో ఉండే అల్సర్లు నయం అవుతాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగులకు ఉండే ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఆహారాలను రోజూ తీసుకుంటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. పోషకాల శోషణకు..ప్రో బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారిలో మంటను తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఈ విషయాలను సైంటిస్టులు ఒక అధ్యయనంలో వెల్లడించారు.

# ఇటుక బట్టి కార్మికులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**పెద్దపల్లి, నవంబర్ 08**
పెద్దపల్లి జిల్లా, మండలం రాఘవాపూర్ లోని ఇటుక బట్టి కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్కే గార్డెన్ ఎదురుగా రాఘవాపూర్ లో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 217 మందికి బీపీ,షుగర్ అవసరమైన వారికి ఇసిజీ,2డి ఎకో పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్ తెలిపారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు అశోక్, పాల్గొన్నారు.

## పలువురి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల, నవంబర్ 8**
పట్టణంలో పలువురిని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. జగిత్యాల ఏసియన్ చానల్ అధినేత అన్వర్ భాయ్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ఖాజిం, అలీ, ఫిరోజ్, సర్వర్ ,మున్నా భాయ్, కుతుబ్ తదితరులు ఉన్నారు. ప్రముఖ న్యాయవాది కీ.శే మాకునూరి హనుమంత రావు గారి డ్రైవర్ జగిత్యాల పట్టణ 34వ వార్డు కి చెందిన పిట్ట గంగాధర్ గారి తల్లి పిట్ట గంగరాజు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు.


## ఘనంగా మండల ప్రవాస్ యోజన కార్యక్రమం

### హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి అమరావతి ఎంపీపీ హనుమంతరావు



**సత్తెనపల్లి, నవంబర్ 8**
పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో జరిగిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటా స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు.. అనంతరం పట్టణంలో "ఇంటింటా స్వదేశీ – ప్రతి ఇంటా స్వదేశీ" కరపత్రాలను, స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా శంకర్ రావు గారు, కందికట్ల శంకర్ రావు గారు, పలువురు సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గూగుల్ మ్యాప్స్ లో ఆర్టీసీ టికెట్ బుకింగ్



**అమరావతి, నవంబర్ 8**
టికెట్ బుకింగ్ కోసం ఏ పీఎస్ ఆర్టీసీ మరో కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఎక్కడి నుంచి ఎక్కడికెళ్లాలో గూగుల్ మ్యాప్స్ సెర్చ్ చేస్తే ఆ రూట్లో తిరిగే ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయం ఉన్న బస్సులు, జర్నీ టైమ్ వివరాలు కనిపిస్తాయి. వాటి మీద క్లిక్ చేస్తే ఆర్టీసీ వెబ్సైట్లోకి తీసుకెళ్తుంది. ఈ మేరకు గూగుల్ ప్రతినిధులతో చర్చలు పూర్తయ్యాయి. విజయవాడ హైదరాబాద్ మార్గంలో అమలుచేయగా విజయవంతమైంది. త్వరలో అన్ని రూట్లలో మొదలుకానుంది

## నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తజన సంద్రం



**సిద్దిపేట, నవంబరు 8** కార్తీక మాసం పవిత్రత, శని-ఆదివారం సెలవు దినం కలసి రావడంతో జిల్లాలోని నాచారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ప్రతి రోజు సంధ్యవేళ స్వామి వారికి నిర్వహించే ప్రధాన ఘట్టమైన గరుడవాహన సేవలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. మరికొందరు భక్తులు స్వామి వారికి సేవలు తీసి తమ మొక్కులు చెలించుకున్నారు సర్వాభరణ భూషితుడైన స్వామివారిని గరుడునిపై దర్శించుకుని గోవింద నామస్మరణతో పులకించిపోయారు.

## సర్కారు బడిలో చెప్పేది సార్ అనుకుంటున్నారా

### కాదు ప్రైవేట్ టీచర్



**ఆదిలాబాద్, నవంబర్ 8**
జిల్లాలోని బేల మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన ఖాడికి పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడి వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లుతున్నదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు మొత్తం 19 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాల ఉపాధ్యాయుడు వారంకోసారి మాత్రమే వస్తు సంతకాలు పెట్టేసుకొని వెళ్లిపోయేవారు. ఆయన సొంత పనులు చూసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాగా ఆ గ్రామానికి చెందిన ఓ యువకుడికి నెలకు 8వేల రూపాయలు ఇస్తు వాలంటీర్ గా నియమించుకున్నారు. పాఠశాలకు ఏ అధికారులు రారన్న ధీమాతో ఆ ఉపాధ్యాయుడు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.

# ఆర్ ఓబీ.ఫ్లైఓవర్ వెంటనే పూర్తి చేయాలి

- ఆర్ ఎన్ బి సర్వీస్ రోడ్ వెంటనే నిర్మించాలి
- మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా



**పెద్దపల్లి, నవంబర్ 08** బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పెద్దపల్లి పట్టణ మరియు మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని కూనరం రోడ్డులో పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్ పై నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ పనులు సర్వీస్ రోడ్ల మరమ్మతుల విషయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ, కూనారం రోడ్ లో పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరంగల్ వెళ్లే దారి మార్గంలో రైల్వే లైన్ల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని. తొమ్మిది సంవత్సరాల క్రితం కేంద్ర బిజెపి ప్రభుత్వం మొదలు 70 కోట్లు తర్వాత 90 కోట్లు మంజూరు చేయడమైనది. తర్వాత పనులు చేపట్టే కాలానికి 130 కోట్లు బడ్జెట్ను ప్రకటించడం జరిగినది. అప్పుడు రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు అప్పటి ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు వేగవంతం కాలేదని . ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా రైల్వే గేట్లు పడడం ద్వారా హాస్పిటల్ ఎమర్జెన్సీ కేసుల విషయంలో అనేకమంది ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగి%శీ%దని . తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పనుల విషయంలో పట్టించుకోక పోవడం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి, రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సర్వీస్ రోడ్ల విషయంలో పట్టించుకోని కారణంగా రోడ్లపై గుంతలు దుమ్ము ధూళితో ప్రజలు అనేక ఇబ్బందులకు లోన్ కావడం జరుగుతు%శీ%దని . వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయించాలని అలాగే సర్వీస్ రోడ్ల మరమ్మత్తులు చేయించాలని.ఈరోజు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు తంగేడా రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు చిలివేరి సంపత్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ వొళ్లే తిరుపతి రాజాం మహంత కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆడెపు రమేష్ శ్రీనివాస్ రెడ్డి పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్ బోలవేన సురేందర్ దాసరి కృష్ణ ఉపాధ్యక్షులు శివయ్య గౌడ్ సబ్బు మల్లయ్య కార్యదర్శులు పోగుల రాజు మహేష్ కోశాధికారి గాదసి సతీష్ ముంజ రాజేంద్రప్రసాద్ కందుల సదయ్య వీరేష్ గౌడ్ శ్రీనివాస్ పడాల శ్రీను బర్రె సదానందం సదయ్య బండ శ్రీనివాస్ మధుకరణ్ అంజి మహేష్ వెంకటేష్ హరీష్ రవి ఉదయ్ చంటి మహేష్ రాజేందర్ సురేష్ సంతోష్ కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన బిసి నాయకులు

- సాదరంగా ఆహ్వానించిన జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత

**సుల్తానాబాద్/ పెద్దపల్లి నవంబర్ 8 :** శనివారం రోజున హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాసరావు నేతృత్వంలో సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు యాదవ సంఘం అధ్యక్షులు తాత సదానందం యాదవ్, సహకార ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొంగుని శంకరయ్య గౌడ్, రజక సంఘం నాయకులు నిట్టూరి సంపత్ లను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాల ఖిల్లా పెద్దపెల్లి జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. జాగృతి నేతృత్వంలో కార్మిక,కర్షక, మహిళా తదితర రంగాల్లో ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.



తెలంగాణ జాగృతిలో చేరిన తాత సదానందం యాదవ్, బొంగోని శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించినట్లుగానే, పెద్దపెల్లి జిల్లాలో



జాగృతి బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వారు వెల్లడించారు.

# హ్యాపీ బర్త్ డే టూ యూ విజ్జన్న

- మెనీ హ్యాపీ రిటర్న్స్ అఫ్ ది డే
- వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు..
- 59 కిలోల కేకు ప్రత్యేకంగా తెప్పించి.. ఎమ్మెల్యే తో కేకు కట్ చేయించి..
- పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించిన వెలిచాల



**కరీంనగర్,నవంబర్ 08 :** పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలను హైదరాబాదులో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాదులో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు 59వ జన్మదినం పురస్కరించుకొని రాజేందర్ రావ్ ప్రత్యేకంగా 59 కిలోల కేకు తెప్పించి పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణరావు చేత కేక్ కట్ చేయించి ఎమ్మెల్యేకు రాజేంద్రరావు శాలువా పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు విజయ రమణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రజల సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా పేదలకు అండగా నిలుస్తూ అత్యుత్తమ ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. పెద్దపెల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మాడల్ గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపెల్లి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ పెద్దపెల్లి ప్రజలకు సేవలం దిస్తూ మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రాజేంద్ర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు అనంతుల ర మేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విషాహారం తిని 42 గొర్రెలు మృత్యువాత

- పెంపకందారులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**ధర్మారం, నవంబర్ 8 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో విషాహారం తిని పదుల సంఖ్యలో గొర్రెలు మరణించగా బాధిత గొర్రెల పెంపకం దారుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.గత రెండు రోజుల నుంచి ఇప్పటికే 36 గొర్రెలు మృతిచెందగా, తాజాగా శనివారం మరో ఆరు గొర్రెలు మరణించాయి దీంతో మరణించిన మూగజీవాల సంఖ్య 42 కు చేరింది.విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గొర్రెల మంద వద్దకు వెళ్లి బాధిత గొర్రెల పెంపకం దారులను పరామర్శించారు.పార్టీ తరఫున అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.అనంతరం ఫోన్ లో రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత గొర్రెల పెంపకం దారులతో మాట్లాడారు. విషాహారం తిని గొర్రెలు మరణించడం బాధాకరమని ఆయన అన్నారు.పెంపకం దారులు అధైర్య పడవద్దు అని అండగా ఉంటామని తాను ప్రస్తుతం జూబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్నానని గ్రామానికి వచ్చి బాధితులను కలిసి పరామర్శకు వస్తానని చెప్పారు. మూగజీవాల మరణం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిహారం అందించడానికి తనవంతు కృషి చేస్తానని ఈశ్వర్ పెంపకం దారులకు భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, డైరెక్టర్లు దీటీ శ్రీనివాస్, భారత స్వామి సాయిరి కుమార్ , మోర కొమురయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ,గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు ఎం. శంకరయ్య, ఎగ్గేలా స్వామి, దేవి రమణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కల్లెం హనుమంత రెడ్డి, నాడెం శ్రీనివాస్, అడువాల రవి, బండారి శ్రీనివాస్, మెన్నేని రాంబాబు, ఎండి రఫీ, అజ్మీర మల్లేశం, మంద శ్రీనివాస్, సత్తనవేణి సదయ్య,అచ్చె రాకేష్, విజ్జగిరి రమేష్, గూడూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే

- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చెన్నూరి రాజేష్





**సిద్దిపేట, నవంబర్ 8 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్థానిక శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి కి వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన విద్యార్థులను పోలీసుల అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చెన్నూరి రాజేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం విద్యార్థులను విస్మరించిన కారణంగా స్థానిక శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి విద్యార్థుల సమస్యలను విన్నపించడానికి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం దృష్టికి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ సమస్యను తీసుకెళ్లి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడానికి బయలుదేరిన విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సరికాదని, హుస్నాబాద్ ప్రాంతంలో విద్యారంగ సమస్యలపై నిరసన తెలిపితే జైలుకు పంపడానికి ప్రయత్నం చేయడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది అని అన్నారు. పోలీసులు శాంతిభద్రతలను కాపాడాలని అత్యుత్సాహం ప్రదర్శించడం మంచిది కాదు అని ఈ ప్రజా పాలనలో ప్రభుత్వ కార్యాలయమైన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు విద్యార్థులు వెళ్లే హక్కు లేదా ? ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే దిశగా వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి చరణ్ నగర ఉపాధ్యక్షులు రాహుల్, రాజు నగర సంయుక్త కార్యదర్శి అంజి, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఐక్య పోరాటాల ద్వారానే పెన్షనర్ల సమస్యల పరిష్కారం




**తొర్రూరు :**ఐక్య పోరాటాల ద్వారానే పెన్షనర్ల సమస్యలు పరిష్కారమవుతాయని టాప్రా (టీపీఆర్ పీఏ) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాణి సీతారాం అన్నారు .తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీపీఆర్ పీఏ) ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు.సంఘ మండల అధ్యక్షులు పందిరి రాజయ్య ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటాచారి లతో కలిసి సీతారాం కీలకోపన్యాసం చేశారు.2024 మార్చి నుంచి పెన్షనర్లకు రావాల్సిన 5 డిఏలు, బెనిఫిట్ లు అందించకపోవడం దారుణమన్నారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పెన్షనర్లకు మెడికల్ బిల్లులు ఏళ్లుగా పెండింగ్ లో ఉంచారని, హెల్త్ కార్డు ద్వారా నగదు రహిత వైద్యం సైతం అందజేయకపోవడం సరికాదన్నారు.కేవలం మొదటి తేదీన పెన్షన్ మొత్తం అందించడం తప్ప మరే హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. స్పెషల్ టీచర్ సర్వీస్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు అందించి పెన్షనరీ బెనిఫిట్ లను అమలు చేయాలన్నారు. ఏరియర్స్ చెల్లించడంలో విపరీత జాప్యం వల్ల కొందరు విశ్రాంత ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 16న మహబూబాబాద్ లో జిల్లా మహాసభ, డిసెంబర్ 29, 30 తేదీల్లో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభల్లో పెన్షనర్ల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య, కోశాధికారి తుమ్మ నాగేశ్వర్, జిల్లా నాయకులు బంధు నారాయణ, శంకరయ్య, భిక్షాజీ , కమలమ్మ, చంద్రప్రకాష్ మనోహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి



**తొర్రూర్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఉర్దూ మదర్సాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ముస్లిం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా 56వ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొంటూ ఉర్దూ పాఠశాలలోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధర్మారపు మహేందర్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఇలా ఉపయోగించండి.. మీ ముఖ సౌందర్యం పెరుగుతుంది

తేనెను మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని పలు రకాల పానీయాల్లో కలిపి సేవిస్తుంటారు. కొందరు తేనెను నేరుగా తింటుంటారు కూడా. ఆయుర్వేద ప్రకారం తేనె అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులకు తేనె ఔషధంగా పనిచేస్తుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనకు అనేక లాభాలను అందిస్తుంది. అయితే తేనె వల్ల వ్యాధులు నయం అవడమే కాదు, చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది. చర్మానికి సంబంధించి మనకు కలిగే అనేక రకాల సమస్యలను, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో తేనె పనిచేస్తుంది. ఇందుకు గాను పలు పదార్థాలతో కలిపి తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించాల్సి ఉంటుంది. దీంతో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.ఒక టీస్పూన్ తేనెను తీసుకుని ముఖానికి రాసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఒక టేబుల్ స్పూన్ మజ్జిగ, ఒక టీస్పూన్ తేనె, ఒక గుడ్డు పచ్చ సొన కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. వారంలో 2-3 సార్లు ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ చిట్కాను



పాటిస్తుంటే ముఖ సౌందర్యం పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. అదేవిధంగా కొద్దిగా తేనె, ఆలివ్ నూనెలను తీసుకుని కలిపి మిశ్రమంగా చేయాలి. దాన్ని ముఖానికి రాసి కొంత సేపటి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు తగ్గి ముఖం ప్రకాశిస్తుంది.

బాదంపప్పు పొడితో..రెండు టేబుల్ స్పూన్ల బాదం పప్పు పొడి, అంతే మోతాదులో తేనెలను కలిపి మిశ్రమంగా చేసి ముఖంపై రాయాలి. తరువాత కొంత సేపు ఆగి గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మృతకణాలు పోతాయి. చర్మానికి తేమ లభిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. చర్మం తేమగా మారి కాంతివంతంగా ఉంటుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్, నిమ్మరసంలను కలిపి ముఖంపై రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మృదువుగా, తేమగా మారుతుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. అదేవిధంగా ఒక టేబుల్ స్పూన్ తేనె, పావు టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ పెరుగును తీసుకుని కలిపి ముఖానికి రాయాలి. 15 నిమిషాల పాటు ఉంచాక కడిగేయాలి. ఈ చిట్కాను తరచూ పాటిస్తుంటే ముఖంపై ఉండే ఎరుపుదనం పోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మం తిరిగి సాధారణ స్థితికి వస్తుంది. మొటిమలు తగ్గిపోతాయి.తేనె, నిమ్మరసం..తేనె, ఓట్స్‌ను ఉపయోగించి కూడా ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. ఇందుకు గాను ఒక టేబుల్ స్పూన్ తేనె తీసుకుని అందులో అంతే మోతాదులో ఓట్స్ పొడి, 1 టీస్పూన్ నీళ్లు లేదా పాలను వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. అతిగా ఉండే నూనె తొలగిపోతుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి ఈ చిట్కా మేలు చేస్తుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం తీసుకుని కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖానికి తేమ లభిస్తుంది. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. ఇలా తేనెతో పలు చిట్కాలను పాటించడం వల్ల ముఖ సౌందర్యాన్ని సులభంగా పెంచుకోవచ్చు.

# ప్లాస్టిక్ మానవజాతి మనుగడకు పెనుముప్పు




**తొర్రూరు :**మానవజాతి మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు.తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ వినియోగం తో అనర్థాలపై చేపట్టిన అవగాహనా ర్యాలీని చేపట్టారు. గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్ ను సేకరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, డాక్టర్ సుజాత లతో కలిసి ప్రిన్సిపాల్ మాట్లాడారు.ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదన్నారు. 50 మైక్రాన్‌ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేదిం చిందన్నారు. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం కారణంగా వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయన్నారు. పర్యావరణం దెబ్బతింటోందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజేందర్ రెడ్డి, షహనాజ్ బేగం, సోమేశ్వర్, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుండి వియత్నాం వెళ్లాల్సిన విమానం లో సాంకేతిక లోపం

- నిన్న అర్ధరాత్రి నుండిఎయిర్ పోర్ట్ లోనే ప్రయాణికులు









**రాజేంద్రనగర్, నవంబర్ 08 :** హైదరాబాద్ విమానాశ్రయం నుంచి వియత్నాం వెళ్లవలసిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో నిన్న అర్ధరాత్రి నుండి ఎయిర్పోర్ట్ లోనే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకెళ్తే శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైదరాబాదు నుండి వియత్నం వెళ్లవలసిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడం ప్రయాణికులు ఎయిర్పోర్టులోనే ఇబ్బందుల గురవుతున్నారు. 12:00 అయినా హైదరాబాదు నుండి వియత్నం విమానం బయలుదేరకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము ఏం చేయలేం సాంకేతిక సమస్య అంటూ విమానాశ్రయ అధికారులు చేతులెత్తేయడం తో ప్రయాణికులు మరింత మండిపడుతున్నారు. 07-11-2025 రాత్రి 23.55 నిమిషాలకు వి ఎన్ - 984 హైదరాబాద్ నుండి హానోయ్ (వియత్నాం ) వెళ్ళవలిసిన విమానము టెక్నికల్ ఇష్యూ తో ఉదయం 6.30 నిముషాలకు కూడా బయలుదేరాక పోవడం వలన రా త్రంతా అవస్థ పడుతున్న ప్రయానికులు.


# మీరు రోజూ వంటలు చేసేందుకు ఎలాంటి నూనెను వాడుతున్నారు



రోజూ వంట చేసేందుకు అందరూ భిన్న రకాల వంట నూనెలను ఉపయోగిస్తుంటారు. కొందరు పల్లి నూనె వాడితే కొందరు నువ్వుల నూనె, ఇంకొందరు సన్ ఫ్లవర్ ఆయిల్‌ను వాడుతారు. అయితే మార్కెట్‌లో మనకు చాలా రకాల వంట నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలా మంది అసలు ఏ వంట నూనెను వాడితే మంచిది, ఏది మనకు లాభాలను అందిస్తుంది.. అని సందేహాలను వ్యక్తం చేస్తుంటారు. వంట నూనెలు ఎన్ని ఉన్నప్పటికీ ఆరోగ్యకరమైన నూనె వాడితేనే మనకు రోగాలు రాకుండా ఉంటాయి. వంట నూనెల విషయంలో కొన్ని వందల ఏళ్ల నుంచి సైంటిస్టులు, మేధావులు ప్రతిసారి డిబేట్ నిర్వహిస్తూనే వస్తున్నారు. అయితే వైద్య నిపుణులు మాత్రం వంట నూనెల విషయంలో కొన్ని కీలక సూచనలు చేస్తున్నారు. అసలు ఎలాంటి నూనెను వంటలకు వాడాలి, ఏ వంట నూనె వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి అన్న విషయాలను తెలియజేస్తున్నారు.పల్లి నూనె, ఆలివ్ నూనె..చాలా మంది పల్లి నూనెను వంటలకు ఉపయోగిస్తుంటారు. పల్లి నూనెలో గుండెకు మేలు చేసే మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. అందువల్ల ఈ నూనెను వాడితే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే అనేక పోషకాలను సైతం పొందవచ్చు. ఇక మార్కెట్‌లో మనకు ఆలివ్ నూనె కూడా లభిస్తుంది. ఇది అన్ని నూనెల కన్నా ఖరీదు ఎక్కువగా ఉంటుంది. కానీ ఆరోగ్య ప్రయోజనాలను మాత్రం అద్భుతంగా అందిస్తుంది. ఆలివ్ నూనెను వాడితే గుండె సేఫ్ గా ఉంటుంది. ఇందులోనూ ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అయితే ఇతర నూనెల్లా ఈ నూనెను వేడి చేయాల్సిన పనిలేదు. నేరుగా వంటలపై చల్లి తినవచ్చు.సోయాబీన్ ఆయిల్, ఆవనూనె..మార్కెట్‌లో మనకు సోయాబీన్ ఆయిల్ కూడా లభిస్తుంది. ఇందులోనూ ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అయితే ఈ నూనెను వేపుళ్లకు ఉపయోగించకూడదు. అలా చేస్తే నూనెలో విషపదార్థాలు తయారవుతాయి. అలాంటి నూనె మనకు హాని చేస్తుంది. కనుక సోయాబీన్ ఆయిల్ విషయంలో ఈ జాగ్రత్తను పాటించాల్సి ఉంటుంది. అలాగే వంటలకు గాను ఆవనూనెను కూడా వాడవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. సువాసనను అందిస్తుంది. ఊరగాయల తయారీలో ఈ నూనెను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులోనూ ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అదేవిధంగా వంటలకు రైస్ బ్రాన్ ఆయిల్‌ను కూడా వాడుతారు. ఇందులోనూ ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకునేందుకు ఈ నూనె పనిచేస్తుంది. అలాగే పొద్దు తిరుగుడు నూనె కూడా అనేక పోషకాలను కలిగి ఉంటుంది. కానీ ఈ నూనెను వాడితే పెద్దగా లాభాలు ఏమీ ఉండవు.ఏ నూనె వాడాలి..?ఇక కొబ్బరినూనెను కూడా మన దేశంలో కొన్ని ప్రాంతాల వాసులు వంటలకు ఉపయోగిస్తారు. ఇది అనేక పోషకాలను, ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అదేవిధంగా అవిసె గింజల నూనెను కూడా వంటలకు ఉపయోగించవచ్చు. ఇది అనేక పోషకాలను అందిస్తుంది. ఈ నూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, కళ్లను రక్షిస్తాయి. అయితే ఇన్ని రకాల నూనెల్లో వంటలకు ఏ నూనె వాడాలి..? అని చాలా మందికి సందేహం ఉంటుంది. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. వంటలకు ఏ నూనెను ఉపయోగించినా సరే అది రిఫైన్డ్ అయి ఉండకూడదు. అంటే నూనెను సహజసిద్ధంగా తయారు చేసి ఉండాలి. గానుగ విధానంలో లేదా కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన ఏ నూనెను అయినా సరే వంటలకు వాడవచ్చు. రీఫైన్ చేయబడిన నూనె వాడకూడదు. ప్యాక్ పై రీఫైన్డ్ అని రాసి ఉంటే అలాంటి నూనెను ఎట్టి పరిస్థితిలోనూ ఉపయోగించకూడదు.

# అసలు ప్రాణాయామం అంటే ఏమిటి ఎలా చేయాలి

ఆరోగ్యంగా ఉండడం కోసం చాలా మంది చేసే వ్యాయామాల్లో యోగా కూడా ఒకటి. అయితే యోగాలో అనేక క్రియలు ఉన్నాయి. వాటిల్లో ప్రాణాయామం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రాణాయామం చేయడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. మనిషి శారీరకంగానే కాక మానసికంగా కూడా దృఢంగా ఉండేందుకు ప్రాణాయామం దోహదం చేస్తుంది. ప్రాణాయామం అంటే శక్తిని మేల్కొల్పడం అని యోగా నిపుణులు చెబుతుంటారు. ప్రాణాయామం మన శరీరానికి దివ్యౌషధం లాంటిది. దీని వల్ల మన శారీరక, మానసిక శక్తి రెండూ పెరుగుతాయి. మనపై మనకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మనలో దాగి ఉన్న శక్తిని ప్రాణాయామం బయటకు తీస్తుంది. ప్రాణాయామం అంటే శ్వాసను నియంత్రించడమే. ప్రాణాయామంను రోజూ చేయడం వల్ల శరీరం తేలిగ్గా మారు తుంది. ప్రాణాయామానికి ఉన్న శక్తి అంతులేనిదని ఆయుర్వే దంలో కూడా చెప్పారు. ప్రస్తుతం మనిషి ఎదుర్కొంటున్న అనేక శారీరక, మానసిక సమస్యలను ప్రాణాయామంతో తగ్గించుకో వచ్చని ఆయుర్వేదం చెబుతోంది.ప్రాణాయామం అంటే శ్వాసను నియంత్రణలో ఉంచడమే. సంస్కృతంలో ప్రాణ అంటే కీలకమైన



ప్రాణశక్తి అనే అర్థం వస్తుంది. శ్వాసను గ్రహించడానికి కీలకమైన శక్తిని ఆయామ అంటారు. ప్రాణ ఆయామము అంటే ప్రాణశక్తిని (శ్వాస) నియంత్రించడమే. ప్రాణాయామ సాధన అంటే ఉచ్ఛ్వాస నిశ్వాసలను ఒక క్రమంలోకి తేవడానికి ప్రయత్నించడమే. శ్వాసను పీల్చినప్పుడు పొట్ట ఒక క్రమ పద్ధతిలో ముందుకు వచ్చి శ్వాసను వదిలినప్పుడు పొట్ట ఖాళీ అవుతుంది. అయితే ప్రస్తుతం ప్రాణాయామం చేస్తున్న అధిక శాతం మందికి శరీరం ఈ విధంగా సహకరించడం లేదు. ఉచ్ఛ్వాస నిశ్వాసలను ప్రాణశక్తి అంటారు. శ్వాస అనేది శరీరానికి, మనస్సుకు మధ్య సంబంధాన్ని ఏర్పాటు చేస్తుంది. శరీరం, మనస్సు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. శ్వాసను నియంత్రిస్తే ప్రాణశక్తి ఆధీనంలోకి వస్తుంది. దీని వల్ల అనేక శారీరక వ్యాధులతోపాటు మానసిక సమస్యలను కూడా తగ్గించుకోవచ్చు. శ్వాసలో ప్రాణ శక్తి ఉంటుంది, కనుక దాన్ని నియంత్రిస్తే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.ఎప్పుడు చేయాలి..సాధారణంగా ప్రాణాయామం యోగా అంత కష్టమైందేమీ కాదు. దీన్ని చేయడం చాలా సులభమే. ఎవరైనా దీన్ని చాలా సులభంగా అభ్యసించవచ్చు. అయితే గురువు వద్ద నేర్చుకుంటే చక్కగా ప్రాణాయామం చేయగలుగుతారు. ఇంకా ఎంతో ఫలితం ఉంటుంది. ప్రాణాయామాన్ని సాధారణంగా రోజూ ఉదయం తెల్లవారుజామున చేయాల్సి ఉంటుంది. ఉదయం 4 నుంచి 6 గంటల మధ్య ప్రాణాయామం చేస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఆ సమయాన్ని అమృత ఘడియలుగా పిలుస్తారు. అయితే ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్ కారణంగా అంత ఉదయం లేచి ప్రాణాయామం చేయడం .

# ఐదో మ్యాచ్ వర్షార్పణం టీ20 సిరీస్ విజేతగా టీమిండియా

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.పొట్టి క్రికెట్‌లో తమకు తిరుగులేదని భారత జట్టు మరోసారి చాటుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ (2-1) చేజారినా.. తమకు కొట్టినపిండి అయిన టీ20ల్లో కంగారూ టీమ్‌కు షాకిచ్చింది టీమిండియా. తొలి మ్యాచ్ వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆతిథ్య జట్టు గెలిచి సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. కాంబినేషన్‌లో మార్పులు చేసుకున్న టీమిండియా.. వరుసగా రెండు మ్యాచుల్లో కంగారూలకు చెక్ పెట్టింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ఓపెనర్ అభిషేక్ శర్మలు మెరవడంతో మూడో మ్యాచ్‌లో.. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గొప్పగా రాణించడంతో నాలుగో టీ20లో మార్ష్ సేనను మట్టికరిపించింది. నిర్ణయాత్మకమైన ఐదో మ్యాచ్ వర్షార్పణం కావడంతో



2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాను విజేతగా ప్రకటించారు. 4.5వ ఓవర్లోనాలుగో టీ20లో భారీ విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన భారత్.. ఐదో మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ(23 నాటౌట్), శుభ్‌మన్ గిల్(29 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడి శుభారంభమిచ్చారు.

# ఆసియా కప్ వివాదం ముగిసినట్టే

భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించ నున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు.నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు



రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి.ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

# వరల్డ్‌కప్‌లో ఇకపై 10 జట్లు ప్రేక్షకుల ఆదరణతో ఐసీసీ కీలక నిర్ణయం

భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన మహిళల వన్డే వరల్డ్ కప్ రికార్డులు నెలకొల్పింది. భారీగా ప్రేక్షకులను స్టేడియాలకు రప్పించడమే కాదు రికార్డు స్థాయిలో వీక్షణలు సొంతం చేసుకుంది. సూపర్ హిట్టైన మెగా టోర్నీని మరింత గొప్పగా, ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ ఎనిమిది జట్లతోనే సరిపుచ్చుతున్న ఐసీసీ ఇకపై 10 జట్లను అనుమతించనుంది. తద్వారా ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెట్‌ను మరో దశకు తీసుకెళ్లాలనే తమ సంకల్పాన్ని నెరవేర్చుకోనుంది.మహిళల వన్డే వరల్డ్ కప్‌ను మరింత ఘనంగా నిర్వహించాలని ఐసీసీ భావిస్తోంది. అందుకే ఈ మెగా టోర్నీని ఎనిమిది జట్ల నుంచి పది టీమ్‌లకు విస్తరించనుంది. దాంతో.. మరో రెండు కొత్త జట్లతో 2019 వరల్డ్ కప్ సరికొత్తగా సాగనుంది. భారత్‌లో జరిగిన వరల్డ్ కప్ మ్యాచ్‌లను స్టేడియానికొచ్చి దాదాపు 3 లక్షల మంది అభిమానులు చూశారు. మహిళా వరల్డ్ కప్ చరిత్రలో ఇంతమంది ఫ్యాన్స్ పోటెత్తడం అనేది ఓ రికార్డు. అంతేకాదు టీవీల్లో, జియో హాట్‌స్టార్ వంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో కోట్లాదిమంది వరల్డ్ కప్ మ్యాచ్లను వీక్షించారు. సో.. ఈ మెగా టోర్నీని మరోస్థాయికి తీసుకెళ్లాల్సిన సమయం వచ్చింది అని ఐసీసీ మీడియా సమావేశంలో తెలిపింది. ఇంకేముంది.. పద్నాలుగో సీజన్ వన్డే వరల్డ్ కప్ పది జట్లతో సందడిగా జరుగడం ఖాయమన్నమాట.సమాన ప్రైజ్‌మనీమహిళల ప్రీమియర్ లీగ్‌తో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకొనే అమ్మాయిల సంఖ్య పెరిగింది. అంతర్జాతీయంగానూ అతివల ఆటకు క్రేజ్ తేవాలనే ఉద్దేశంతో పదమూడో సీజన్ వరల్డ్ కప్ ముందు ఐసీసీ సమాన




ప్రైజ్‌మనీని తెరపైకి తీసుకొచ్చింది. పురుషుల మాదిరిగానే ఇకపై మహిళా విజేతలకు సమానంగా నగదు బహుమతి ఇవ్వాలని తీర్మానించింది. ఈ నిర్ణయం కూడా మహిళా క్రికెట్ పురోగతికి బాటలు వేసిందనే చెప్పాలి. ఆడామగ సమానం అనే మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపిస్తూ.. భావి క్రికెటర్లకు భరోసానిచ్చేలా ఐసీసీ తీసుకున్న నిర్ణయం నూటికి నూరుపాళ్లు చరిత్రాత్మకం.పదమూడో సీజన్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన టీమిండియాకు ఐసీసీ రూ.40 కోట్లు కానుకగా ఇవ్వగా.. భారత బోర్డు ఏకంగా రూ.51 కోట్ల నజరానా ప్రకటించింది. భారత స్క్వాడ్‌లోని క్రికెటర్లపై ఆయా రాష్ట్రాలు కోట్లు కుమ్మరిస్తున్నాయి. అంతేనా భారత స్టార్ల బ్రాండ్ వాల్యూ కూడా అమాంతం పెరిగిపోయింది కూడా.

# సంజు శాంసన్‌ను దక్కించుకోవడానికి నాలుగు జట్లు పోటీ రంగంలోకి ధోనీ

ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు ట్రేడింగ్ విషయంలో అతి పెద్ద సంచలనం త్వరలోనే తెరపైకి రాబోతోంది. రాజస్థాన్ రాయల్స్ టీమ్ కెప్టెన్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ కావాలని కోరుతున్నట్లు వార్తలు వచ్చాయి. 2025 మెగా వేలానికి ముందు జోస్ బట్లర్‌ను రిలీజ్ చేసినప్పటి నుంచి ఆర్ఆర్ మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు సంబంధాలు సరిగా లేవని సమాచారం. ఈ క్రమంలో అనేకసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతన్ని ట్రేడ్ చేసుకోవడానికి మరోసారి రేసులోకి దిగింది. రాబోయే రోజుల్లో సంజు శాంసన్ ఏ టీమ్‌లోకి వెళ్తారనే విషయంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజు శాంసన్ ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు తనను విడుదల చేయాలని ఫ్రాంచైజీని కోరారు. 2025 మెగా ఆక్షన్ సమయంలో ఆర్ఆర్ మేనేజ్‌మెంట్ స్టార్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్?ను అనూహ్యంగా విడుదల చేయడంతో సంజు శాంసన్, ఫ్రాంచైజీ మధ్య సంబంధాలు క్షీణించాయని తెలుస్తోంది. ఈ కారణంగానే శాంసన్ జట్టును వీడాలని నిర్ణయించుకున్నారు.మొదట్లో సంజు శాంసన్‌ను ట్రేడ్ చేసుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపినప్పటికీ, మధ్యలో రేసు నుంచి తప్పుకుంది. అయితే, ఇప్పుడు సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ధోనీ 2026కు అందుబాటులో ఉంటారని ధృవీకరించిన తర్వాత, సీఎస్కే మరోసారి సంజు ట్రేడ్ రేసులోకి దూకింది. సీఎస్కే ఫ్రాంచైజీ తమ జట్టు రిటెన్షన్ లిస్ట్‌ను ఖరారు చేయడానికి, సంజూ శాంసన్ ట్రేడ్ డీల్‌పై నిర్ణయం తీసుకోవడానికి సిద్ధమవుతోంది.సీఎస్కే రిటెన్షన్ లిస్ట్ తయారీలో ఎంఎస్ ధోనీ చురుకైన



పాత్ర పోషిస్తున్నారు. ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోవడానికి ధోనీ త్వరలోనే సీఈఓ కాశీ విశ్వనాథన్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లతో సమావేశం కానున్నారు. ఈ కీలక సమావేశం నవంబర్ 10, 11 తేదీల్లో జరిగే అవకాశం ఉంది. ఈ సమయంలోనే సంజు శాంసన్ ట్రేడ్ విషయంలో ఫ్రాంచైజీ ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.సంజు శాంసన్‌ను ట్రేడ్ చేసుకోవడం గురించి రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ వివిధ ఫ్రాంచైజీలతో చర్చలు జరుపుతోంది. ఆర్ఆర్ యజమాని మనోజ్ బడాడే శాంసన్ ట్రేడ్ గురించి లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌లతో చర్చలు జరుపుతున్నారని క్రిక్‌బజ్ నివేదించింది.

# గోల్డ్ లోన్స్‌లా ఇప్పుడు సిల్వర్ లోన్స్ కూడా తీసుకోవచ్చా

ఇప్పుడు మీరు బంగారు రుణం మాత్రమే కాకుండా బంగారం లాగా వెండిపై కూడా రుణం తీసుకోగలరు. దీని కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త సర్క్యులర్ జారీ చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమాలు 2026 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయి. ఈ నియమాల ప్రకారం వెండి తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం సులభం అవుతుంది. అర్బన్, రూరల్, కోఆపరేటివ్ బ్యాంక్, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు వెండిపై రుణాలు అందించనున్నాయి. కొన్ని నిర్దిష్ట కారణాల వల్ల రిజర్వ్ బ్యాంక్ బంగారం లేదా వెండి (బులియన్) తాకట్టు రుణాలను నిషేధించింది. ఆర్థిక వ్యవస్థలో పెద్దగా అంతరాయం కలగకుండా ఉండటానికి ఇది జరిగింది. కానీ బ్యాంకులు, కంపెనీలు బంగారు ఆభరణాలు, నగలు, నాణేలను తాకట్టు పెట్టడం ద్వారా వినియోగదారులకు రుణాలు ఇవ్వవచ్చు. ఇది ప్రజలు తమ చిన్న, పెద్ద ఆర్థిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది.ఎంత వెండిని తాకట్టు పెట్టవచ్చురిజర్వ్ బ్యాంక్ సర్క్యులర్ ప్రకారం ఒకే కస్టమర్‌కు ఇచ్చిన అన్ని రుణాలకు తాకట్టు పెట్టిన ఆభరణాల మొత్తం బరువు కింది పరిమితులను మించకూడదు: బంగారు ఆభరణాలు: 1 కిలోగ్రాముకు మించకూడదు.వెండి ఆభరణాలు: 10 కిలోగ్రాములకు మించకూడదు.బంగారు నాణేలు: 50 గ్రాములకు మించకూడదు.వెండి నాణేలు: 500 గ్రాములకు మించకూడదు.మీకు ఎంత రుణ మొత్తం లభిస్తుంది?లోన్ మొత్తం లోన్-టు-వాల్యూ () నిష్పత్తిపై ఆధారపడి



ఉంటుంది. దీని అర్థం మీరు తాకట్టు పెట్టిన బంగారం లేదా వెండిపై మీరు ఎంత డబ్బు అప్పుగా తీసుకోవచ్చు. బంగారం, వెండి విలువుకు ప్రతి రూ.100 కు మీరు ఎంత రుణం పొందవచ్చో ఇది చూపిస్తుంది. రుణ మొత్తం రూ.2.5 లక్షల వరకు ఉంటే గరిష్ట %ాుఎ% 85 శాతం ఉంటుంది. అంటే మీరు మీ బంగారం, వెండి విలువలో 85 శాతం వరకు రుణం పొందవచ్చు. అదేవిధంగా రుణ మొత్తం రూ.2.5 లక్షల నుండి రూ.5 లక్షల మధ్య ఉంటే, గరిష్ట 80 శాతం ఉంటుంది. రుణ రూ.5 లక్షల కంటే ఎక్కువగా ఉంటే, గరిష్ట 75 శాతం ఉంటుంది.

# మహిళలకు గుడ్‌న్యూస్ తగ్గుతున్న బంగారం ధరలు

దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ తగ్గుదల రాబోయే రోజుల్లో కూడా కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఢిల్లీ మార్కెట్లలో బంగారం ప్రస్తుతం రూ.1.25 లక్షల కంటే తక్కువగా ట్రేడవుతోంది. రాబోయే రోజుల్లో స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు తక్కువగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. బంగారం ధరలు రూ.1 లక్షకు తగ్గుతాయా లేదా అంతకంటే తక్కువకు తగ్గుతాయా? బంగారం, వెండి ప్రస్తుత ధరలపై నిపుణుల అంచనాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..ఢిల్లీలో మరింత చౌకగా.దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 10 గ్రాములకు రూ.100 తగ్గి రూ.124,600 కు చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం గురువారం ముగింపు ధర రూ.124,100 నుండి 10 గ్రాములకు రూ.100 తగ్గి రూ.124,000 కు చేరుకుంది (అన్ని పన్నులతో సహా). మునుపటి మార్కెట్



సెషన్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.124,700 వద్ద ముగిసింది. అయితే శుక్రవారం అన్ని పన్నులతో సహా కిలోగ్రాముకు రూ.153,300 వద్ద వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ బంగారం 0.5 శాతం లేదా 19.84 డాలర్లు పెరిగి ఔన్సుకు 3,996.93 డాలర్లకు చేరుకోగా, స్పాట్ వెండి 0.96 శాతం పెరిగి ఔన్సుకు 48.48 డాలర్లకు చేరుకుంది.గోల్డ్ ట్రెండ్ ఎలా ఉండవచ్చు? స్టాక్ మార్కెట్లలో బుల్లిష్ బుడగ ఏర్పడే అవకాశం, దీర్ఘకాలిక ప్రభుత్వ షట్‌డౌన్ గురించి అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షితమైన స్వర్గధామాలను వెతుక్కుంటూ వెళ్లడంతో శుక్రవారం బంగారం ధరలు పెరిగాయని కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం. ఇంతలో ఆరు కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలాన్ని కొలిచే డాలర్ ఇండెక్స్ 0.08 శాతం తగ్గి 99.65కి చేరుకుంది, ఇది బంగారం ధరలకు మద్దతు ఇచ్చింది. నిధుల సంక్షోభం కారణంగా అనేక ప్రభుత్వ విభాగాలు 38 రోజులుగా మూసివేశారు. ఇది ఆర్థిక ఉత్పత్తిని ప్రభావితం చేసింది, కీలకమైన స్థూల ఆర్థిక డేటాను విడుదల చేయడంలో ఆలస్యం చేసింది.నిపుణులు ఏమంటున్నారు?మార్కెట్ అనిశ్చితి, డాలర్ బలహీనత, దీర్ఘకాలిక షట్‌డౌన్ బంగారం ధరలను మరింత పెంచే అవకాశం ఉందని ఒక నిపుణుడు అన్నారు. సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్ అనలిస్ట్, కమోడిటీస్ అండ్ కరెన్సీ) జతిన్ త్రివేది మాట్లాడుతూ.. మార్కెట్ పాల్గొనేవారు రాబోయే వారంలో %ఖూ%, భారతదేశం రెండింటి నుండి ఫెడరల్ రిజర్వ్ సభ్యుల ప్రసంగాలు, వినియోగదారుల ధరల సూచిక డేటాను నిశితంగా పరిశీలిస్తారని అన్నారు.

# వినియోగదారులకు పేటీఎం గిఫ్ట్

డిజిటల్ చెల్లింపు వేదిక పేటీఎం తన వినియోగదారుల కోసం చాలా ఆకర్షణీయమైన పథకాన్ని ప్రారంభించింది. యాప్ ద్వారా చేసే లావాదేవీలపై బంగారం కాయిన్స్ సంపాదించే అవకాశం ఇప్పుడు వారికి ఉంటుంది. పేటీఎం యాజమాన్యంలోని వన్97 కమ్యూనికేషన్స్ గురువారం తన లాయల్టీ పాయింట్లను డిజిటల్ బంగారంగా మార్చుకో వచ్చని ప్రకటించింది. స్మార్ట్ అసిస్టెంట్లను కలిగి ఉన్న తన ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కొత్త వెర్షన్‌ను కూడా కంపెనీ ప్రారంభించింది. ఇప్పుడు మీరు ప్రతి చెల్లింపుపై 'గోల్డ్' రివార్డులను పొందుతారు:వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ.. చేసే (వ్యక్తి నుండి వ్యక్తికి), యూపీఐ చెల్లింపులు ఇప్పుడు "గోల్డ్"గా మారాయని అన్నారు. అంటే ప్రతిసారీ వినియోగదారుడు డబ్బు పంపినప్పుడు లేదా యాప్ ద్వారా చెల్లింపు చేసినప్పుడు వారికి గోల్డ్ పాయింట్లు రివార్డ్‌గా అందుతాయి. ఈ పాయింట్లను తరువాత డిజిటల్ గోల్డ్‌గా మార్చవచ్చు. "పతి చెల్లింపు ఇప్పుడు బంగారం సంపాదించడానికి ఒక మార్గం ఉంది. మరే ఇతర యాప్ ఈ స్థాయి రివార్డులను అందించదు. మీరు ఎంత బంగారం సంపాదించవచ్చనే దానికి పరిమితి లేదు" అని విజయ్ శేఖర్ శర్మ అన్నారు.బంగారం మార్పిడి రూ.15 నుండి ప్రారంభం:15 రూపాయల విలువైన తర్వాత వినియోగదారులు తమ పాయింట్లను బంగారంగా మార్చుకోవచ్చని కంపెనీ పేర్కొంది. అంటే వినియోగదారు చెల్లింపు లేదా కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాలో బంగారు పాయింట్లు జోడిస్తారు. వాటిని తరువాత రీడీమ్ చేసుకోవచ్చు. పేటీఎం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జుగల్ తివారీ మాట్లాడుతూ, వినియోగదారులు ప్రతి రూ.100 ఖర్చుకు ఒక గోల్డ్ పాయింట్ సంపాదిస్తారని అన్నారు. రూపే కార్డు ఉపయోగించి చెల్లింపు చేస్తే పాయింట్లు రెట్టింపు అవుతాయి. రూ.1 విలువైన డిజిటల్ బంగారం కోసం 100 గోల్డ్ కాయిన్లను రీడీమ్ చేసుకోవచ్చు.తన ప్రయాణ వేదికను కూడా పునరుద్ధరించింది. ఇందులో ఇప్పుడు అసిస్టెంట్ ఉంది. అంటే





ప్రతిసారీ వినియోగదారుడు డబ్బు పంపినప్పుడు లేదా యాప్ ద్వారా చెల్లింపు చేసినప్పుడు వారికి గోల్డ్ పాయింట్లు రివార్డ్‌గా అందుతాయి. ఈ పాయింట్లను తరువాత డిజిటల్ గోల్డ్‌గా మార్చవచ్చు. "పతి చెల్లింపు ఇప్పుడు బంగారం సంపాదించడానికి ఒక మార్గం ఉంది. మరే ఇతర యాప్ ఈ స్థాయి రివార్డులను అందించదు. మీరు ఎంత బంగారం సంపాదించవచ్చనే దానికి పరిమితి లేదు" అని విజయ్ శేఖర్ శర్మ అన్నారు.ఇది ప్రయాణికులు టిక్కెట్లు బుక్ చేసుకోవ డానికి, ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి సహాయపడుతుంది. వినియోగదారులు గమ్యస్థానాల కోసం శోధించవచ్చు, ప్రయాణ ఆలోచనలను పొందవచ్చు. విమానం, రైలు, బస్సు లేదా మెట్రో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. కొత్త ఫీచర్ బీటాలో ఉందని, ప్రణాళిక నుండి చెల్లింపు వరకు వినియోగదారులకు సున్నితమైన, తెలివైన ప్రయాణ అనుభవాన్ని ఇస్తుందని కంపెనీ చెబుతోంది.

# క్రూరత్వానికి చిరునామా కుంభ



మహేష్‌బాబు-రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రానికి సంబంధించిన భారీ ఈవెంట్ ఈ నెల 15న హైదరాబాద్‌లో జరగబోతున్న విషయం తెలిసిందే. ఇదే వేదికపై దర్శకుడు రాజమౌళి సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈవెంట్‌కు ముందుగానే దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించి సర్‌ప్రైజ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇందులో మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం కుంభ అనే పాత్రలో ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. హైటెక్ వీల్‌చైర్‌లో కూర్చొని న్యూఏజ్ విలన్‌గా ఆయన లుక్ ఆకట్టుకుంటున్నది. 'క్రూరమైన, శక్తివంతమైన విలన్ కుంభను మీకు పరిచయం చేస్తున్నాం. ఈ లుక్ నాకు క్రియేటివ్‌గా ఎంతో సంతృప్తినిచ్చింది' అని రాజమౌళి సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. 'ఎస్-ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 'గ్లోబల్ ట్రాటర్' (ప్రపంచ యాత్రికుడు) అనే హ్యాష్‌ట్యాగ్‌తో రాజమౌళి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. భారతీయ పురాణాలతో ముడిపడిన ఈ కథలో హీరో మహేష్‌బాబు ప్రపంచాన్ని చుట్టి వచ్చే సాహసయాత్రికుడి పాత్రలో కనిపిస్తారని, అటవీ నేపథ్యంలో హైఇంటెన్సిటీ అడ్వెంచరస్ మూవీగా మెప్పిస్తుందని అంటున్నారు.

# భావోద్వేగాల ప్రయాణం



ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాకు అంతటా మంచి స్పందన లభిస్తున్నది. స్త్రీపురుష సంబంధాల్లోని సంఘర్షణను ఈ చిత్రం ద్వారా తెలియజెప్పాం. మహిళలు పడే ఆవేదనను ఆవిష్కరించే ప్రయత్నం చేశారు దర్శకుడు' అని అన్నారు అగ్ర నిర్మాత అల్లు అరవింద్. గీతా ఆర్ట్స్ పతాకంపై ఆయన సమర్పణలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. రష్మిక మందన్న, దీక్షిత్‌శెట్టి ప్రధాన పాత్రల్లో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూశాక తమలో ధైర్యం పెరిగిందని చాలా మంది అమ్మాయిలు మెసేజ్‌లు పెడుతున్నారు. ఇవన్నీ చూస్తుంటే దర్శకుడిగా నేను మరో సినిమా చేయకున్నా ఫర్వాలేదు అనేంత సంతృప్తి కలిగింది.' అని చెప్పారు. ఈ సినిమా చూసిన చాలామంది భావోద్వేగంతో కన్నీళ్లను ఆపుకోలేకపోతున్నారని, ప్రతి ఒక్కరూ ఎమోషనల్ అవుతున్నారని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి పేర్కొన్నారు.

# మైమరపిస్తున్న భాగ్య శ్రీ

భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు కుర్రాళ్ల కొత్త నేషనల్ క్రష్. గతేడాది మాస్ మహారాజా రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. భారీ అంచనాలు మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. కానీ అందరి దృష్టిని ఆకర్షించింది ఈ అమ్మడు.భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు కుర్రాళ్ల కొత్త నేషనల్ క్రష్. గతేడాది మాస్ మహారాజా రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. భారీ అంచనాలు మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. కానీ అందరి దృష్టిని ఆకర్షించింది ఈ అమ్మడు. భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు కుర్రాళ్ల కొత్త నేషనల్ క్రష్. గతేడాది మాస్ మహారాజా రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. భారీ అంచనాలు మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. కానీ అందరి దృష్టిని ఆకర్షించింది ఈ అమ్మడు.తొలి చిత్రంలోనే గ్లామర్ షోతోపాటు అభినయంతో కట్టిపడేసింది ఈ వయ్యారి. కానీ ఫస్ట్ మూవీ డిజాస్టర్ కావడంతో ఆమెకు పెద్దగా హెల్ప్ కాలేదు. అయితే తెలుగులో నెమ్మదిగా ఆఫర్స్ మాత్రం అందుకుంది. ప్రస్తుతం చేతిలో నాలుగైదు సినిమాలతో బిజీగా ఉంది.తొలి చిత్రంలోనే గ్లామర్ షోతోపాటు అభినయంతో కట్టిపడేసింది ఈ వయ్యారి. కానీ ఫస్ట్ మూవీ డిజాస్టర్ కావడంతో ఆమెకు పెద్దగా హెల్ప్ కాలేదు. అయితే తెలుగులో నెమ్మదిగా ఆఫర్స్ మాత్రం అందుకుంది. ప్రస్తుతం చేతిలో నాలుగైదు సినిమాలతో బిజీగా ఉంది.మిస్టర్ బచ్చన్ తర్వాత ఈ అమ్మడు నటించిన కింగ్డమ్ సినిమా విడుదలైంది. జూలై 31న అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. అంతేకాదు..ఈ మూవీ ప్రమోషన్లలో గ్లామర్ లుక్స్ లో కట్టిపడేసింది భాగ్యశ్రీ. దీంతో ఈ అమ్మడు ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.మిస్టర్ బచ్చన్ తర్వాత ఈ అమ్మడు నటించిన కింగ్డమ్ సినిమా విడుదలైంది. జూలై 31న అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. అంతేకాదు..ఈ మూవీ ప్రమోషన్లలో గ్లామర్ లుక్స్ లో కట్టిపడేసింది భాగ్యశ్రీ. దీంతో ఈ అమ్మడు ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.కొత్త నేషనల్ క్రష్ అదిరిపోయిందంటూ భాగ్యశ్రీ ఫోటోస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం రామ్ పోతినేని సరసన నటిస్తుంది. అలాగే దుల్కర్ సల్మాన పక్కన కాంత అనే చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. కొత్త నేషనల్ క్రష్ అదిరిపోయిందంటూ భాగ్యశ్రీ ఫోటోస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం రామ్ పోతినేని సరసన నటిస్తుంది. అలాగే దుల్కర్ సల్మాన పక్కన కాంత అనే చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.ఇప్పటికే ఈ సినిమాల నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇప్పటికే ఈ సినిమాల నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.



# సమంత కొత్త ప్రయాణం



టాలీవుడ్ హీరోయిన్ సమంత గురించి చెప్పక్కర్లేదు. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న సామ్.. ఇటీవలే శుభం సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో అతిథి పాత్రలో కనిపించింది. ఇక ఇప్పుడు మా ఇంటి బంగారం అనే సినిమాలో నటిస్తుంది. కొన్ని రోజుల క్రితం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఇదిలా ఉంటే.. సామ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో రిలేషన్ లో ఉన్నారంటూ కొంతకాలంగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ రూమర్స్ మధ్య శుక్రవారం సమంత షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ముఖ్యంగా అందులో ఒక ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇప్పుడు ఆ ఒక్క ఫోటో నెట్టింట చర్చనీయాంశమైంది. అందులో సామ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో క్లోజ్ హగ్ తో కనిపించింది. తన పెర్ఫ్యూమ్ బ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో సమంత దిగిన ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. ఆ ఫోటోతోపాటు పలువురితో దిగిన ఫోటోస్ పంచుకుంటూ తన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు సామ్. "ఫ్యామిలీ ఫ్రెండ్స్ సమక్షంలో.. గత ఏడాదిన్నరగా నా కెరీర్ లో సాహసోపేతమైన అడుగులు వేశాను. రిస్క్ తీసుకున్నా.. ముందుకు ఎలా వెళ్లాలో నేర్చుకున్న చిన్న.. విజయాలను ఇప్పుడు సెలబ్రేట్ చేసుకుంటున్నాను. ప్రతిభావంతులైన కష్టపడి పనిచేసే వారితో కలిసి పనిచేస్తున్నందుకు కృతజ్ఞురాలిని. ఇది కేవలం ఆరంభమే" అంటూ రాసుకొచ్చారు.సామ్.. విషయానికి వస్తే.. రాజ్, డీకే సంయుక్తంగా తెరకెక్కించిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటడెల్ హనీ బన్నీలో సమంత నటించిన సంగతి తెలిసిందే. ఆయా ప్రాజెక్టుల కోసం వర్క్ చేస్తున్న సమయంలోనే వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడిందని తెలుస్తోంది. ఇన్నాళ్లు హీరోయిన్ గా మెప్పించిన సమంత.. శుభం సినిమాతో నిర్మాతగా మారింది.

# అది అందాలకు ఫిదా అవ్వాల్సిందే



హాట్ బ్యూటీ అదా శర్మ. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హార్ట్ ఎటాక్ సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేసింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. సినిమా కోసం ఎలాంటి సాహసాలు అయినా చేస్తుంది ఆ చిన్నది.హాట్ బ్యూటీ అదా శర్మ. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హార్ట్ ఎటాక్ సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేసింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. సినిమా కోసం ఎలాంటి సాహసాలు అయినా చేస్తుంది ఆ చిన్నది.హాట్ బ్యూటీ అదా శర్మ. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హార్ట్ ఎటాక్ సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేసింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. సినిమా కోసం ఎలాంటి సాహసాలు అయినా చేస్తుంది ఆ చిన్నది.ఆ తర్వాత ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా ఒకటి రెండు సినిమాలు చేసింది.ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ లేడీ ఓరియేంటేడ్ మూవీస్ చేస్తోంది అదా శర్మ. అక్కడ కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇక అదా శర్మ నటించిన ది కేరళ స్టోరీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఏకంగా రూ. 400కోట్లు వసూల్ చేసింది.ఆ తర్వాత ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా ఒకటి రెండు సినిమాలు చేసింది.ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ లేడీ ఓరియేంటేడ్ మూవీస్ చేస్తోంది అదా శర్మ. అక్కడ కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇక అదా శర్మ నటించిన ది కేరళ స్టోరీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఏకంగా రూ. 400కోట్లు వసూల్ చేసింది.బాలీవుడ్ లో లేడీ ఓరియేంటేడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది ఈ భామ. అదా శర్మ నటించిన కేరళ స్టోరీ సినిమా ముందుగా వివాదంలో చిక్కుకున్నప్పటికీ.. ఆతర్వాత ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. అలాగే ఈ సినిమా భారీ వసూళ్లను కూడా రాబట్టింది.బాలీవుడ్ లో లేడీ ఓరియేంటేడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది ఈ భామ. అదా శర్మ నటించిన కేరళ స్టోరీ సినిమా ముందుగా వివాదంలో చిక్కుకున్నప్పటికీ.. ఆతర్వాత ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. అలాగే ఈ సినిమా భారీ వసూళ్లను కూడా రాబట్టింది.అదా శర్మ మొన్నామధ్య దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఇంట్లోకి దిగింది. ఎక్కడైతే సుశాంత్ సూసైడ్ చేసుకొని చనిపోయాడో అదే ఫ్లాట్ లో ఆమె అద్దెకు దిగింది. నెలనెలా రెంట్ పే చేస్తుంది అదా శర్మ. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది.అదా శర్మ మొన్నామధ్య దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఇంట్లోకి దిగింది.చేసుకొని పే చేస్తుంది బిజీగా మారిపోయింది ఈ వయ్యారి భామ. సోషల్ మీడియాలో క్రేజీ ఫోటోలు వదులుతుంది. ఈ అమ్మడి గ్లామరస్ ఫోటోలు నెటిజన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# లుక్ రెడీ అవుతుంది



గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు.ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com